


PRGI NO: TGTEL/25/A5314

# అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




నల్లగొండ హైదరాబాద్ రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | శుక్రవారం 12, జూన్ 2026 | సంపుటి :1 సంచిక : 166 | పేజీలు : 8 , వెల.2.00



## కాంగ్రెస్‌లో టీఎంసీ విలీనం.! క్లారిటీ ఇచ్చిన కేసీ వేణుగోపాల్

కాంగ్రెస్ పార్టీతో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) విలీనం కానుందంటూ ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పందించారు. టీఎంసీ కాంగ్రెస్‌లో విలీనం అవుతుందనే ప్రచారం పూర్తిగా నిరాధారమైనదని, అవి కేవలం పుకార్లు మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని కొట్టిపారేశారు. కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ కార్యాచరణను స్వతంత్రంగా కొనసాగిస్తోందని, టీఎంసీ కూడా తన పార్టీ విధానాల ప్రకారమే ముందుకు సాగుతోందని తెలిపారు. ఈరోజు (గురువారం) ఢిల్లీ ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ నేతల సమావేశం జరిగింది.


2



## మమతా బెనర్జీకి దెబ్బ మీద దెబ్బ.. రాజ్యసభకు ప్రకాశ్ చిక్ బరైక్ రాజీనామా

తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. సీనియర్ నేతలు పార్టీని వీడుతున్నారు. రాజీనామాల పరంపర కొనసాగుతోంది. మూడు రోజుల క్రితం సీనియర్ నేత సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. నిన్న మరో ఎంపీ సుష్మితా దేవ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆమె బీజేపీలో చేరతారన్న ప్రచారం జరుగుతోంది. ఈ రోజు (గురువారం) ప్రకాశ్ చిక్ బరైక్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ప్రకాశ్ రాజీనామాతో రాజ్యసభలో టీఎంసీ ఎంపీల బలం 10కి పడిపోయింది.

2



2


## ఒమన్ తీరాన చమురు నౌకలో పొగలు.. 20 మంది భారత నావికులు సురక్షితం!



### ఖమ్మం రైతాంగానికి
# శాశ్వత సాగునీటి భద్రతే లక్ష్యం

- అన్ని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేస్తాం
- సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తాం
- సీతారామ ప్రాజెక్టు ఖమ్మం భవిష్యత్తును మార్చే ప్రాజెక్టు
- వరద రక్షణ పనులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం
- రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2 లో..



**ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈరోజు(గురువారం) జలసౌధలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టులపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.**

సీతమ్మసాగర్ సహా అన్ని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేస్తామని వెల్లడించారు. ఖమ్మం జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. భూసేకరణ, అటవీ అనుమతులు, నిధుల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు ఖమ్మం భవిష్యత్తును మార్చే ప్రాజెక్టు అని మంత్రి తెలిపారు.

### పనిచేయని సీఎంకు ఇన్ని క్యాంపు
# కార్యాలయాలు ఎందుకు?



2

మీనాక్షి నటరాజన్ పిటిషన్ తిరస్కరించడం వెనుక రాష్ట్రంలోని ఆ పార్టీ నేత హస్తం

ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచింది

విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నగదు లేదు కానీ సీఎం సోకులకు రూ. వందల కోట్లు ఖర్చు పెడతారా?

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు

### గోదావరి పుష్కరాల కోసం
# ప్రత్యేక ప్రణాళికతో వెళ్తున్నాం



2

రాబోయే 2027 గోదావరి పుష్కరాల కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. నాలుగు జిల్లా కేంద్రాలకు ఫోర్‌లైన్స్ రోడ్డు ఉన్న హుస్నాబాద్‌ను మరింత అభివృద్ధి చేస్తున్నామని.. డ్రైనేజీ సిస్టమ్ అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈరోజు (గురువారం) హుస్నాబాద్ బస్టాండ్‌ని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడి బస్సుల వివరాలు, మౌలిక సదుపాయాలు గురించి అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు.



2


## ముదురుతున్న 'టీఆర్ఎస్' టైటిల్ వార్.. రంగంలోకి మరో పార్టీ

### 20 ఏళ్లుగా నాకు ఎలాంటి జ్వరం, దగ్గు,
# బిపి రాలేదు: బండి

హైదరాబాద్:

దేశంలో మామిడికాయ తినాలంటే భయపడే పరిస్థితి వచ్చిందని కేంద్రమంత్రి బండిసంజయ్ తెలిపారు. పాలు తాగితే 3 రోజులు ఆస్పత్రి పాలయ్యానని అన్నారు. జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై రైతు సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లాలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. 20 ఏళ్లుగా తనకు ఎలాంటి జ్వరం, దగ్గు, బిపి రాలేదని, తనకు ప్రధాని నరేంద్ర మోడీ స్ఫూర్తి అని తనకేమీ కాదని భరోసాగా ఉన్నారని తెలియజేశారు. హైదరాబాద్‌లో పాలు తాగి ఆస్పత్రి పాలయ్యానని, ఎలాంటి వ్యాధులు లేవు..తప్పెవరిదంటే.. తనదేనని అన్నారు. రైతులు కోటీశ్వరులవడమేమో కానీ.. ధాన్యమే కొనే పరిస్థితి లేదని, రోగానికి కారకులం మనమేనని.. నివారణ చేసేది కూడా మనమేనని బండిసంజయ్ పేర్కొన్నారు.



2 లో..

## ఎల్ నినో ప్రభావంతో రుతుపవనాలకు అంతరాయం

అర్జున్ సమాచారం

# సుపరిపాలన అతిపెద్ద పరీక్ష

## మీనాక్షి స్థానంలో మహేశ్ కేవత్

## అనూహ్యంగా బిజెపికి కలిసి వచ్చిన అవకాశం

## మీనాక్షిపై కేసు తెలంగాణ నేతలే ఉప్పందించారు

## బిజెపి మంత్రి సంచలన వ్యాఖ్యలు

**భోపాల్,**

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ రాజ్యసభ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణకు గురికావడంతో.. బీజేపీ విజయానికి మార్గం సుగమమైంది. ఆ రాష్ట్రంలో మూడో అభ్యర్థిగా మహేశ్ కేవత్‌కు అవకాశం కల్పించిన బీజేపీ.. ఏకగ్రీవంగా విజయం సాధించి మూడు రాజ్యసభ స్థానాల్లోనూ క్లీన్ స్వీప్ చేయడం దాదాపు ఖాయమైంది. మరో ఇద్దరు అభ్యర్థులైన తరుణ్ చుగ్, రజనీశ్ అగర్వాల్‌ల ఎన్నికను ఖరారు చేసేందుకు ఆ పార్టీకి శాసనసభలో తగినంత మద్దతు ఉంది. దీంతో రాష్ట్ర రాజ్యసభ ఎన్నికల్లో అధికార పార్టీ సంపూర్ణ విజయాన్ని కైవసం చేసుకోనుంది. ఈ నేపథ్యంలో మహేశ్ కేవత్ రాజకీయ నేపథ్యం ఏమిటో ఓసారి పరిశీలిస్తే.. ఆయనో సీనియర్ బీజేపీ నేత. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌తో పాటు బీజేపీ సంస్థాగత నెట్‌వర్క్‌తో ఆయనకు సుదీర్ఘ అనుబంధం ఉంది. చిన్నప్పటి నుంచే ఆర్‌ఎస్‌ఎస్‌తో అనుబంధం కలిగి ఉన్న కేవత్.. అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ , బీజేపీ యువజన విభాగంలో పలు బాధ్యతలు నిర్వర్తించారు. జిల్లా మంత్రిగానే కాకుండా సంఘ్ పరివార్‌లోనూ వివిధ హోదాల్లో పనిచేశారు. అంతేకాకుండా.. రాష్ట్ర మత్స్యకారుల సంక్షేమ బోర్డు ఛైర్మన్‌గానూ సేవలందించారు. ఆ రాష్ట్ర సీఎం మోహన్ యాదవ్, కేవత్ సామాజిక నేపథ్యాన్ని ప్రస్తావిస్తూ.. హిందూ పురాణాలలో పూజ్య పురుషుడైన నిషాద్ రాజ్ వారసత్వ కొనసాగింపునకు ఆయన నామినేషన్ నిదర్శనమని పేర్కొన్నారు. నటరాజన్ నామినేషన్ పత్రాలలో అనేక లోపాలున్నాయని, కొన్ని వివరాలను ఆమె దాచిపెట్టారని బీజేపీ ఆరోపించింది. తెలంగాణలోని ఓ కోర్టులో ఆమెపై ఉన్న పెండింగ్ కేసు విషయాన్ని వెల్లడించలేదనేది ఆ పార్టీ లేవనెత్తిన కీలక అభ్యంతరాలలో ఒకటి. పరిశీలన ప్రక్రియలో ఎన్నికల అధికారులు అభ్యంతరాలను స్వీకరించడంతో ఆమె నామినేషన్ తిరస్కరణకు గురైంది. దీంతో రాజ్యసభ పోటీలో కాంగ్రెస్ సవాలుకు దాదాపుగా తెరపడినట్టు సమాచారం. అయితే కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీనటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణపై మధ్యప్రదేశ్ మంత్రి, బీజేపీ సీనియర్ నాయకుడు కైలాష్ విజయ్ వర్గియా సంచలన వ్యాఖ్యలు చేశారు. మీనాక్షీనటరాజన్ మీద తెలంగాణలో కేసుల గురించి టీ కాంగ్రెస్ నేతలే తమకు సమాచారం ఇచ్చారని బాంబు పేల్చారు. ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. 'అసలు మీనాక్షీనటరాజన్ మీద తెలంగాణలో కేసు నమోదైనట్టు మాకు తెలియనే తెలియదు. తెలంగాణ కాంగ్రెస్ నుంచే ఆ సమాచారం మాకు వచ్చింది. అక్కడి కాంగ్రెస్ పార్టీ నేతలే మాకు ఈ సమాచారం ఇచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. అక్కడి నుంచే మాకు ఈ కేసు పత్రాలొచ్చాయి. దీనిని బట్టి కాంగ్రెస్‌లో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోండి' అని వ్యాఖ్యానించారు. మొత్తంగా కైలాష్ విజయ్ వర్గియా వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్‌లో పెను ప్రకంపనలకు దారితీశాయి. మీనాక్షికి, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా, బీజేపీకి అనుకూలంగా కొందరు టీ కాంగ్రెస్ నేతలు కోవర్ట్ రాజకీయాలు నడుపుతున్నారని ఇప్పటికే కొన్ని వార్తలొచ్చాయి. కైలాష్ వర్గియా వ్యాఖ్యలు ఇందుకు మరింత బలాన్ని చేకూర్చాయని పలువురు కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడుతున్నారు.

# మోహన్ నాయక్ ఆస్తులు వందకోట్లకు పైగానే

## ఆర్‌అండ్‌బీ ఈఎన్‌సీ మోహన్ నాయక్ ఇంట్లో సోదాలు

## భారీగా బంగారం, నగదు, ఆస్తులు గుర్తించిన ఎసిబి

## కిలో బంగారం, 60 లక్షల నగదు స్వాధీనం

**హైదరాబాద్,**

ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణల నేపథ్యంలో రోడ్లు మరియు భవనాల శాఖ (ఆర్‌అండ్‌బీ) ఈఎన్‌సీ మోహన్ నాయక్ నివాసంతో పాటు ఆయనకు సంబంధించిన పలు ప్రాంతాల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు విస్తృత స్థాయిలో సోదాలు చేపట్టారు. హైదరాబాద్ లోని ఆయన నివాసంలో ఉదయం నుంచి తనిఖీలు కొనసాగాయి. మోహన్ నాయక్ ఈఎన్‌సీ హోదాలో ఉన్న సమయంలో వందల కోట్ల రూపాయల విలువైన ఆస్తులను కూడబెట్టినట్లు ఆరోపణలు రావడంతో ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో మొత్తం 11 చోట్ల ఏకకాలంలో దాడులు చేపట్టారు. మియాపూర్ లోని ఓ గేటెడ్ కమ్యూనిటీలో ఉన్న విల్లా నంబర్-98లో డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏసీబీ బృందాలు సోదాలు నిర్వహించాయి. భద్రతా కారణాల దృష్ట్యా అధికారుల అనుమతి లేకుండా ఎవరినీ లోపలికి అనుమతించ లేదు. సోదాల సందర్భంగా పలు కీలక పత్రాలు, ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లు, నగదు, బంగారు ఆభరణాలను అధికారులు గుర్తించినట్లు సమాచారం. ప్రాథమిక సమాచారం ప్రకారం.. రోడ్ల నిర్మాణాలకు సంబంధించిన టెండర్ల కేటాయింపుల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు మోహన్



నాయక్‌పై గతంలోనే పలు ఆరోపణలు వచ్చాయి. ముఖ్యంగా కాంట్రాక్టర్లకు టెండర్లు కేటాయించే ప్రక్రియలో అక్రమాలకు పాల్పడినట్లు వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఏసీబీ విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. సోదాలు ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో పూర్తి స్థాయి లెక్కలు, స్వాధీనం చేసుకున్న ఆస్తుల విలువపై అధికారిక వివరాలు వెల్లడించాల్సి ఉంది. సాయంత్రం వరకు ఈ తనిఖీలు కొనసాగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. సోదాలు పూర్తయిన అనంతరం కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఏసీబీ వెల్లడించనున్నారు. మోహన్ నాయక్ ఇంటితోపాటు 15 ప్రాంతాల్లోని ఆయన బంధువుల నివాసాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. అతడి ఇంట్లో 20కి పైగా విదేశీ మద్యం సీసాలను గుర్తించారు. మంగళవారం ఉదయం నుంచి తనిఖీలు కొనసాగుతున్నాయని, సోదాలు పూర్తయిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు. మోహన్ నాయక్ ఇంట్లో చేపట్టిన తనిఖీల్లో రూ. 60లక్షల నగదు గుర్తించినట్లు ఏసీబీ జాయింట్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. కిలో బంగారు నగలు, 13 బంగారు బిస్కెట్లు గుర్తించినట్లు తెలిపారు. హైదరాబాద్, నిజామాబాద్‌లో ఇళ్ల స్థలాల పత్రాలు గుర్తించామని తెలిపారు. మరోవైపు, మోహన్ నాయక్ కార్యాలయంలోనూ ఏసీబీ సోదాలు జరిపింది. ఎర్రమంజిల్‌లోని కార్యాలయంలో పలు ఫైళ్లను తనిఖీ చేస్తున్నారు. అక్కడి అధికారుల నుంచి కూడా వివరాలు సేకరిస్తున్నారు. అతడి ఆస్తుల విలువ రూ. 100 కోట్లకు పైనే ఉంటుందని ఏసీబీ అంచనా వేస్తోంది.

# మాతృభూమిపై గౌరవం.. కర్మభూమిపై సంక్షేమం..

## దేశానికే అంకితమైన మోడీ జీవితం: పవన్ కళ్యాణ్

**అమరావతి**

దేశ సేవలో ప్రధాని మోదీ 4,399 రోజుల పాలన పూర్తి అయ్యిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ స్పందిస్తూ.. మోదీ సేవలను కొనియాడారు. 'మాతృభూమిపై గౌరవం.. కర్మభూమిపై సంక్షేమం.. దేశానికే అంకితమైన జీవితం' అని అన్నారు. దేశానికి నిస్వార్థ సేవ చేస్తున్న ప్రధానమంత్రి మోదీ, ఎన్డీఏ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. గత 12 ఏళ్లలో ఎన్డీయే ప్రభుత్వం ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్‌ను బలమైన దేశంగా తీర్చిదిద్దిందని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశ భద్రత మరింత పటిష్ఠమైందని, ఆధునికీకరణ దిశగా భారత సాయుధ దళాలకు కొత్త శక్తి వచ్చిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్‌కు కీలక స్థానం లభించిందని, జీ-20 సమ్మిట్ విజయవంతంగా నిర్వహించడం ద్వారా ప్రపంచ దృష్టి భారత్ వైపు మళ్లిందని పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్‌కు బలమైన స్వరంగా భారత్ ఎదిగిందని



వ్యాఖ్యానించారు. డిజిటల్ ఇండియా విప్లవం ద్వారా ప్రజలకు సేవలు చేరువయ్యాయని పవన్ అన్నారు. జనధన్-ఆధార్-మొబైల్ అనుసంధానంతో పారదర్శక పాలన సాధ్యమైందని చెప్పారు. యూపీఐ, డీబీటీ వ్యవస్థలతో డిజిటల్ చెల్లింపులు వేగం పుంజుకున్నాయని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ కింద కోట్ల మందికి వైద్య భరోసా లభిస్తోందన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ద్వారా పేదలకు సొంత ఇళ్ల కల సాకారమవుతోందని పవన్ ప్రస్తావించారు. జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు సదుపాయం కల్పించారన్నారు. జాతీయ రహదారులు, రైల్వేలు, విమానాశ్రయాల్లో భారీ అభివృద్ధి సాధించారని చెప్పారు. వందే భారత్ రైళ్లతో రవాణా రంగంలో కొత్త శకం మొదలైందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి ప్రధాని మోదీ అందిస్తున్న సహకారం అభినందనీయ మని ఉప ముఖ్యమంత్రి అన్నారు. 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యంతో రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. వికసిత భారత్ 2047 సాధనలో ఆంధ్రప్రదేశ్ కీలక భాగస్వామ్యం వహిస్తుందన్నారు. భిన్నత్వమే భారతదేశ బలమని, భాషలు భారత గర్వకారణమన్నారు. జాతీయ సమైక్యత, సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉంటామని, విభజన శక్తులను ధీటుగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. జై హింద్.. జై భారత్ అంటూ పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# నెల్లూరు నగరంలో చైన్ స్నాచర్లు బీభత్సం

## ఒకేరోజు ముగ్గురు మహిళల మెడగొలుసులు చోరీ

**నెల్లూరు,**

నెల్లూరు నగరంలో చైన్ స్నాచర్లు బీభత్సం సృష్టించారు. ఒకే రోజు ముగ్గురు మహిళల మెడల్లో బంగారు గొలుసులను అపహరించడం తీవ్ర కలకలం రేపింది. జేమ్స్ గార్డెన్, పడరుపల్లి, చిల్డ్రన్స్ పార్క్ ప్రాంతాల్లో దుండగులు బరితెగించారు. ఒంటరిగా వెళ్తున్న మహిళలే లక్ష్యంగా చోరీలు సాగాయి. మొత్తం 9 సవర్ల బంగారు గొలుసులు చోరీకి గురైనట్లు పోలీసులు తెలిపారు. బాధిత మహిళల ఫిర్యాదు మేరకు నవాబుపేట, వేదాయపాలెం, బాలాజీనగర్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయి. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు చైన్ స్నాచర్లను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. చోరీ జరిగిన ప్రాంతాల్లో సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా నిందితుల కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఒకే రోజు మూడు ప్రాంతాల్లో దుండగులు చోరీకి పాల్పడటం స్థానికులను తీవ్ర భయాందోళనకు గురిచేసింది. చైన్ స్నాచర్లను వెంటనే పట్టుకోవాలని వారు కోరుతున్నారు.

# ప్రగతి ఫలాలు భారతీయులకు చేరవేసిన ఘనుడు

**అమరావతి**

భారత ప్రధానిగా నరేంద్ర మోదీ పగ్గాలు చేపట్టి 12 ఏళ్లు పూర్తయ్యాయి. ఎన్నికైన ప్రధానిగా అత్యధిక కాలం కొనసాగిన అరుదైన రికార్డును సొంతం చేసుకోనున్న మోదీకి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కొందరు నాయకులు దేశాన్ని పరిపాలిస్తారని, కొద్దిమంది మాత్రమే దాని గమనాన్ని మారుస్తారని చంద్రబాబు అన్నారు. ప్రధాని మోదీ 4,399 రోజుల నిరంతర పదవీ కాలంతో భారతదేశాన్ని ప్రతి స్థాయిలో పరివర్తన చేశారని కొనియాడారు. ఆయన భారతదేశానికి అత్యధిక కాలం పనిచేసిన ప్రధానమంత్రిగా నిలిచారని, ఇది రికార్డు మాత్రమే కాదని ఆయన వ్యాఖ్యానించారు. నీటి కుళాయి నుంచి చంద్రయాన్ చంద్రుణ్ని చేరడం వరకు, పొలంలో రైతు ఆకాంక్షల నుంచి సరిహద్దులో సైనికుడి ధైర్యం వరకు ప్రతి రంగంలో దేశ విశ్వాసాన్ని, సామర్థ్యాలను బలోపేతం చేశారని చంద్రబాబు తెలిపారు. ప్రగతి ఫలాలు ప్రతి భారతీయుడికి చేరేలా చేశారని, సంక్షేమం-అభివృద్ధి మధ్య సమతుల్యతను కాపాడారని ప్రశంసించారు. అత్యంత బలహీనులకు మద్దతు అందిస్తూనే అవకాశాలను విస్తరించి, ఆర్థిక పునాదులను బలోపేతం చేసే సంస్కరణలను మోదీ మేళవించారని చెప్పారు. కరుణ, ఆశయం రెండూ కలిసి సాగగలవని ఆయన నిరూపించారని వ్యాఖ్యానించారు. ఈ అద్భుతమైన మైలురాయిని చేరుకున్నందుకు ఏపీ ప్రజల తరఫున ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు అభినందనలు తెలియజేశారు. స్వర్ణాంధ్రను నిర్మించడానికి వికసిత్ భారత్ సాకారం కోసం కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు పోస్ట్ చేశారు. ప్రధానిగా వరుసగా మూడుసార్లు ఎన్నికై, అత్యధిక కాలం దేశాన్ని పాలించిన రికార్డును సాధించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మంత్రి లోకేశ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'మన దేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూను అధిగమించి మోదీ నెలకొల్పిన ఈ రికార్డు అనితరసాధ్యం. 12 ఏళ్ల పాలనలో నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం భారతదేశాన్ని ప్రపంచంలో అజేయశక్తిగా, సగర్వంగా నిలిపింది. ప్రజలకు అవకాశాలు, గౌరవం కల్పించడం, స్వావలంబన, సాధికారత దిశగా దేశాన్ని నడిపించిన మోదీ సమర్థ నాయకత్వానికి జేజేలు' అంటూ ఎక్స్‌లో లోకేశ్ కొనియాడారు.

# ఓజి గంజాయి స్మగ్లింగ్ ముఠా బట్టబయలు

## జూనియర్ ఆర్టిస్ట్ దొడ్డి సూరి కళ అరెస్ట్

**హైదరాబాద్,**

హైదరాబాద్‌లో అంతర్జాతీయ మాదకద్రవ్యాల అక్రమ రవాణా నెట్‌వర్క్‌ను ఈగల్ ఫోర్స్ తెలంగాణ, కస్టమ్స్ విభాగం, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) సంయుక్తంగా ఛేదించాయి. బ్యాంకాక్- ఇండియా మార్గంలో సాగుతున్న ఓజి గంజాయి స్మగ్లింగ్ ముఠాను బట్టబయలు చేసి కీలక నిందితులను గుర్తించారు. ఈ కేసులో హైదరాబాద్‌కు చెందిన జూనియర్ ఆర్టిస్ట్ దొడ్డి సూరి కళను శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అధికారులు అరెస్ట్ చేశారు. ఆమె వద్ద నుంచి 2.15 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న సమయంలో కస్టమ్స్ అధికారులు తనిఖీలు నిర్వహించగా ఈ డ్రగ్స్ బయటపడ్డాయి. కేరళకు చెందిన చల్లిల్ పుత్తన్‌పురయిల్ నఫ్షిద్ అలియాస్ అలెక్స్ ఈ ముఠాకు ప్రధాన సూత్రధారిగా ఉన్నట్లు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. మహిళా జూనియర్ ఆర్టిస్టులను లక్ష్యంగా చేసుకుని ఒక్కో ట్రిప్‌నకు రూ. 20 వేల వరకు పారితోషికం ఇస్తామని ఆశ చూపించి వారిని డ్రగ్స్ రవాణాకు వినియోగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల విచారణలో మరికొన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2026 మార్చిలో సూరి కళ మొదటిసారి బ్యాంకాక్‌కు వెళ్లి అక్కడి నుంచి గంజాయిని తీసుకువచ్చి చెన్నైలో ముఠా సభ్యులకు అప్పగించినట్లు తేలింది. అనంతరం ఏప్రిల్ 2026లో మరోసారి బ్యాంకాక్ వెళ్లి మాదకద్రవ్యాలను భారత్‌కు తీసుకువచ్చి హైదరాబాద్‌లో అందజేసినట్లు గుర్తించారు. జూన్ 2026లో మూడోసారి అదే తరహా ప్రయత్నం చేస్తుండగా శంషాబాద్ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు.. జూనియర్ ఆర్టిస్ట్ దొడ్డి సూరి కళను పట్టుకున్నారు. దీంతో అంతర్జాతీయ స్మగ్లింగ్ నెట్‌వర్క్ కార్యకలాపాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ముఠాలో రాజు బిస్వాస్ అనే వ్యక్తి కూడా కీలక పాత్ర పోషించినట్లు దర్యాప్తులో తేలింది. అలాగే గంగా భవాని, గౌరి అనే మరో ఇద్దరు మహిళలను కూడా బ్యాంకాక్‌కు పంపించి గంజాయి రవాణా చేయించినట్లు అధికారులు గుర్తించారు. మహిళా ఆర్టిస్టులను ఎరగా వేసుకుని అంతర్జాతీయ డ్రగ్స్ స్మగ్లింగ్ నిర్వహిస్తున్న ఈ ముఠాపై అధికారులు మరింత సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు. ఈ నెట్‌వర్క్‌కు సంబంధించిన మరికొంతమంది సభ్యులు, ఆర్థిక లావాదేవీలు, విదేశీ సంబంధాలపై విచారణ కొనసాగుతోంది. 2.15 కిలోల క్షుఢ గంజాయి స్వాధీనం కావడంతో పాటు అంతర్జాతీయ డ్రగ్స్ రాకెట్‌కు సంబంధించిన కీలక ఆధారాలు కూడా లభించినట్లు అధికారులు తెలిపారు.

# స్టీల్ ప్లాంట్ బాధితుకలు అండగా ఉంటాం

## బాధిత కుటుంబాలకు లోకేశ్ పరామర్శ

## అధికారుల నుంచి ప్రమాద వివరాలు ఆరా

**విశాఖపట్నం,**

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధిత కుటుంబాలను మంత్రి నారా లోకేశ్ పరామర్శించారు. మంగళవారం ఉదయం కేజీహెచ్ ఆస్పత్రికి చేరుకున్న మంత్రి.. మార్చురీలో ఎంతమంది ఉన్నారనే దానిపై జాయింట్ కలెక్టర్ విద్యాధరిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో చనిపోయిన ఎమినిది మంది బంధువులను పరామర్శించారు. వారి నుంచి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆపై సెవెన్ హిల్స్ ఆస్పత్రికి మంత్రి వెళ్లారు. స్టీల్ ఎ÷-లాంట్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి సెవెన్ హిల్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సూరిబాబు, పైడిరాజు, పి.శ్రీనివాసరావు ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని, ఆసుపత్రిలో అందుతున్న చికిత్సను వైద్యులను అడిగి తెలుసుకున్నారు . అనంతరం గాయపడిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని లోకేశ్ చెప్పారు. మంత్రి లోకేశ్‌తో పాటు కేంద్రమంత్రి భూపతి రాజు, హోంమంత్రి అనిత, ఎంపీ భరత్, పల్లా శ్రీనివాసరావు.. వాసంసెట్టి బాధితులను పరామర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం జరిగింది. లాడిల్ నుంచి ద్రవ ఉక్కు బకెట్లు కింద పడిపోయాయి. పలువురు కార్మికులపై ద్రవ ఉక్కు పడి అక్కడికక్కడే బూడిదయ్యారు. ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు మృతి చెందారు. మృతదేహాలు పూర్తిగా కాలిపోయి గుర్తుపట్టలేని విధంగా మారాయి. అటు ఎనిమిది మృతదేహాలను పోస్టుమార్టం కోసం కేజీహెచ్‌కు తరలించారు. మృతదేహాలను గుర్తించేందుకు మృతుల బంధువుల శాంపిల్స్‌ను తీసుకుని ల్యాబ్‌కు పంపిస్తామని వైద్యులు చెబుతున్నారు. డీఎన్ఏ పరీక్షలు పూర్తయ్యేందుకు నాలుగు రోజుల సమయం పట్టే అవకాశం ఉంది. ఈ ప్రమాదంలో గాయపడిన వారు విశాఖలోని కిమ్స్, సెవెన్ హిల్స్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

# కొత్తపల్లి--అస్నాద్ శివారు మధ్య రోడ్డు నిర్మాణానికి భూమిపూజ:

**భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచారం , జూన్ 11:**

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామం నుండి అస్నాద్ శివారు వరకు ఉపాధి హామీ 100 రోజుల పనిలో భాగంగా చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులకు గురువారం గ్రామ సర్పంచ్ దుర్గం



తిరుపతి అధ్వర్యంలో ఘనంగా భూమిపూజ నిర్వహించారు. దాదాపు 3 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఈ రహదారి పనులు పూర్తి అయితే తమ రవాణా కష్టాలు తీరనున్నాయని స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో భీమారం మండలం ఎంపీడీఓ మధుసూదన్, ఎంపీవో సతీష్ రెడ్డి , ఏపీవో జీనత్ , ఉప సర్పంచ్ జనార్ధన్, పంచాయతీ సెక్రటరీ వసుందర, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

# సంపాదకీయం...

## మానసిక వికలాంగుల సంక్షేమంపై చిన్నచూపు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రాష్ట్రాల్లో మానసిక, మేధో వికలాంగుల సంరక్షణ బాధ్యతలను నిర్వర్తిస్తున్న వేలాది కుటుంబాలు ప్రతిరోజూ ఒక బాధాకరమైన ప్రశ్నతో జీవిస్తున్నాయి. మా తర్వాత మా పిల్లలను ఎవరు చూసుకుంటారు? వృద్ధాప్యంలోకి అడుగుపెడుతున్న తల్లిదండ్రులు, అలసిపోయిన సంరక్షకుల కోసం ప్రత్యేక నివాస గృహాలు, కమ్యూనిటీ ఆధారిత సంరక్షణ కేంద్రాలు లేకపోవడం ఒక తీవ్రమైన సామాజిక సంక్షేమ సమస్యగా మారింది. ప్రభుత్వాలు వికలాంగుల పింఛన్లు, కొన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్నప్పటికీ, తీవ్రమైన మానసిక మేధో వికలాంగుల జీవితాంత సంరక్షణ అవసరాలను తీర్చడానికి అవి సరిపోవడం లేదని కుటుంబాలు వాపోతున్నాయి. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని కర్లగట్ట గ్రామానికి చెందిన విజయ్ కుమార్ (చిన్నకుట్టి) పరిస్థితి వేలాది కుటుంబాల వేదనకు ప్రతిబింబంగా నిలుస్తోంది. చిన్నప్పటి నుంచి మానసిక వికలాంగుడు విజయ్ కుమార్ తల్లిదండ్రుల సహాయం లేక ప్రభుత్వ పింఛన్‌పైనే జీవనం సాగిస్తున్నాడు. అతని అన్న వెంకటేశు తన జీవితాన్నే తమ్ముడి సంరక్షణకు అంకితం అయ్యారు. ప్రతిరోజూ ఎక్కడో తిరుగుతున్న తమ్ముడిని వెతికి పట్టుకుని స్నానం చేయించడం, భోజనం పెట్టడం, రాత్రికి సురక్షితంగా ఇంటికి తీసుకురావడం వంటి బాధ్యతలను నిర్వర్తిస్తున్నాడు. అతని భద్రత కోసం సమీప గ్రామాల్లో తాత్కాలిక ఆశ్రయాలను కూడా ఏర్పాటు చేశారు. వెంకటేష్ సేవాభావం ప్రశంసనీయం అయినప్పటికీ, కుటుంబాలు తగిన సంస్థాగత మద్దతు లేకుండా ఎంతటి భారాన్ని మోస్తున్నాయో ఈ ఉదాహరణ స్పష్టంగా తెలియజేస్తోంది. అనంతపురం జిల్లా కుందుర్పి ప్రాంతంలో మానసిక వికలాంగత కలిగిన ఒక బాలిక వీధుల్లో అసురక్షిత పరిస్థితుల్లో తిరుగుతూ వేధింపులు, లైంగిక దాడులకు, దోపిడీకి గురవుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇటువంటి సంఘటనలు మానసిక వికలాంగుల కోసం సురక్షిత నివాస కేంద్రాలు, బలమైన సామాజిక రక్షణ వ్యవస్థల అత్యవసర అవసరాన్ని చాటుతున్నాయి. వికలాంగుల హక్కుల కోసం పనిచేస్తున్న సంస్థల ప్రకారం, ఆటిజం, సెరెబ్రల్ పాల్సీ, మేధో వికలాంగతలు, తీవ్రమైన మానసిక సమస్యలతో కోట్లాది భారతీయులు జీవిస్తున్నారు. ప్రతి వికలాంగుడి వెనుక భావోద్వేగ, శారీరక, ఆర్థిక భారాలతో పోరాడుతున్న ఒక కుటుంబం ఉంది. సంరక్షకులు రోజంతా పర్యవేక్షణ, వైద్య సేవల సమన్వయం, భద్రత, ప్రవర్తనా సమస్యల నిర్వహణ వంటి బాధ్యతలను నిర్వర్తిస్తూ తీవ్ర ఒత్తిడి, సామాజిక ఒంటరితనం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తల్లిదండ్రులు వృద్ధాప్యంలోకి వెళ్లేకొద్దీ ఈ సమస్య మరింత తీవ్రమవుతోంది. అరవై, డెబ్బై ఏళ్ల వయస్సులో ఉన్న అనేక మంది సంరక్షకులు తమ తర్వాత తమ పిల్లల భవిష్యత్తు ఏమవుతుందోనని నిరంతరం ఆందోళన చెందుతున్నారు. వారి దృష్టిలో ఇది కేవలం సంక్షేమ సమస్య కాదు; వారి గౌరవం, భద్రత, భవిష్యత్తుకు సంబంధించిన అంశం. భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో విజయవంతమైన



నమూనాలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి. కేరళలో ఏర్పాటు చేసిన రెస్పైట్ హోమ్స్ వికలాంగులను తాత్కాలికంగా ఆశ్రయించి, సంరక్షకులకు అత్యవసర పరిస్థితుల్లో లేదా విశ్రాంతి కోసం కొంత సమయం కల్పిస్తున్నాయి. పుణెలోని నవక్షితిజ్, మహారాష్ట్రలోని ఆధార్ స్పెషల్ హోమ్ వంటి సంస్థలు మేధో వికలాంగులకు దీర్ఘకాలిక నివాస సంరక్షణ, నైపుణ్యాభివృద్ధి, సమాజంలో భాగస్వామ్య జీవన అవకాశాలను కల్పిస్తున్నాయి. హైదరాబాద్‌లో కూడా ప్రత్యేక అవసరాలు కలిగిన వ్యక్తుల కోసం సమూహ నివాస కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయి. జాతీయ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఘరౌండా పథకం మేధో అభివృద్ధి వికలాంగులకు జీవితాంత ఆశ్రయం, సంరక్షణ అందించడానికి ఉద్దేశించబడింది. అయితే పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా ఇలాంటి సదుపాయాలు చాలా తక్కువగా ఉన్నాయని కార్యకర్తలు పేర్కొంటున్నారు. అందువల్ల తల్లిదండ్రులు, సంరక్షకులు, వికలాంగుల హక్కుల సంఘాలు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రభుత్వాలను ప్రతి జిల్లాలో ప్రత్యేక నివాస గృహాలు, థెరప్యూటిక్ గ్రామాలు, రెస్పైట్ కేర్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాయి. ఈ కేంద్రాల్లో సురక్షిత నివాసం, వైద్య సేవలు, కౌన్సెలింగ్, పునరావాసం, వృత్తి శిక్షణ, వినోద కార్యక్రమాలతో పాటు నిపుణుల పర్యవేక్షణ అందించాల్సిన అవసరం ఉంది. సామాజిక కార్యకర్తలు బి. రామకృష్ణంరాజు, ప్రొఫెసర్ జి. వెంకట శివారెడ్డి, మాజీ డిజిపి సి. అంజనేయరెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి అజయ్ కల్లం, డి. చక్రపాణి ఐఎఎస్ తదితరులు ప్రభుత్వాలు రహదారులు, భవనాలు, ఇతర మౌలిక వసతులపై భారీగా పెట్టుబడులు పెడుతున్నప్పటికీ, తమ హక్కుల కోసం స్వయంగా గొంతెత్తలేని అత్యంత బలహీన వర్గాలపట్ల కూడా సమాన శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. వారి డిమాండ్ స్పష్టమైనది, అత్యవసరమైనది – మానసిక, మేధో వికలాంగులకు జీవితాంత గౌరవం, భద్రత, సంరక్షణను అందించే ప్రత్యేక కమ్యూనిటీ గృహాలు, రెస్పైట్ కేర్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ఒక వృద్ధ తల్లిదండ్రులు హృదయ విదారకంగా అడిగిన ప్రశ్నే ఈ ఉద్యమానికి మూలం: మా జీవితమంతా మా పిల్లలను చూసుకున్నాం. కానీ మేము లేనప్పుడు వారిని ఎవరు చూసుకుంటారు? గత ఐదు సంవత్సరాలుగా మనోబంధు ఫౌండేషన్ సంచారంగా తిరుగుతున్న మానసిక వికలాంగులకు స్వస్థత చేకూరడానికి నిర్విఘ్నంగా పని చేస్తున్నది. ప్రభుత్వం సత్వరమే ప్రత్యేక షెల్టర్ హోమ్స్ ఏర్పాటు చేయాలి.

# దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది

### విద్య,వైద్యంతోనే వికసిత్ భారత్-2047 లక్ష్యం సాధ్యం

### వెనకబాటు నిర్మూలనకే యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణం

### సామాజిక వెనకబాటుకు విద్యలేమి కారణంగా తేలింది

### తెలంగాణ అభివృద్ధి నమూనాపై ప్రత్యేకంగా ప్రస్తావన

### నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం రేవంత్ ప్రసంగం

### తెలంగాణకు ఐఐఎం అవసరాన్ని గుర్తించాలని వినతి

### ప్రధాని మోడీతో ప్రత్యేక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ



న్యూఢిల్లీ,

దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. తెలంగాణ కులసర్వేలో భూమి, డబ్బు కంటే విద్యే సామాజిక వెనుకబాటుకు కారణమని తేలిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం ఢిల్లీలో జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. నీతి ఆయోగ్ వేదికగా కులగణన తర్వాత తెలంగాణ అభివృద్ధి నమూనాను వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ డబ్బు, భూమి కంటే విద్యే సామాజిక వెనుకబాటుతనాన్ని ప్రభావితం చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కులసర్వే వివరాలను ప్రస్తావించారు. దేశంలో ఏ రాష్ట్ర సీఎం, అధికారులైనా వచ్చి తెలంగాణలో తాము కడుతున్న 'యంగ్ ఇండియా స్కూల్స్' చూడాలని సూచించారు. సంతోషంగా తాము దగ్గరుండి చూపిస్తామని పేర్కొన్నారు. దేశ ఆర్థికాభివృద్ధికి ఇంజిన్లుగా ఉన్న టాప్-6 నగరాల కోసం రూ.6 లక్షల కోట్లతో 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని పీఎంవోకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశ అభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధే.. విద్య, ఆరోగ్యమే దానికి బలమైన పునాది అని వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు అందించేందుకే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ఏర్పాటు చేశామని ప్రస్తావించారు. స్కిల్స్ యూనివర్సిటీ నిర్వహణలో ఆనంద్ మహీంద్రా, శ్రీనిరాజు వంటి కార్పొరేట్ దిగ్గజాలు భాగస్వామ్యంగా ఉన్నాయని వెల్లడించారు. టాటా గ్రూప్ సహకారంతో రూ.2,100 కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలోని ఐటీఐలను ఆధునిక శిక్షణ కేంద్రాలుగా మారుస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'తెలంగాణ రైజింగ్' విజన్- 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్లు.. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. హైదరాబాద్‌కు ఐఐఎం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తెలంగాణకు అంతర్జాతీయ వర్సిటీలు.. హైదరాబాద్‌లో 'యూనివర్సిటీ ఆఫ్ లండన్' ఆఫ్ షోర్ క్యాంపస్ ఏర్పాటు చేయడం తొలి విజయమని చెప్పుకొచ్చారు. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాల అభివృద్ధికి 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ 6 ప్రధాన నగరాల మౌలిక వసతుల కోసం ఒక్కో నగరానికి రూ.6 లక్షల కోట్ల ప్రత్యేక నిధిని కేంద్రం ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రోడ్, మెట్రోఫేజ్-2, మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీకి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని సూచించారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అనుమతులు, సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇదిలావుంటే సమావేశానంతరం సిఎం ప్రధాని మోడీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తెలంగాణకు సంబంధించి వివిధ ప్రాజెక్టుల అనుమతులపై చర్చించారు. మూసీ రివర్ ఫ్రంట్, ట్రిపుల్ ఆర్, మెట్రో రెండో దశ తదితర ప్రాజెక్టులపై చర్చించారు.

## ప్రధానితో సీఎం రేవంత్ కీలక భేటీ.. మెట్రోకు నిధులు, 'పాలమూరు' క్లియరెన్స్ పైనే చర్చలు

దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన 'నీతి ఆయోగ్' గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం ముగిసింది. ఈ సమావేశానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి సాయంత్రం ప్రధాని నరేంద్ర మోదీతో విడిగా భేటీ అయ్యారు. అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు పెండింగ్ ప్రాజెక్టులు, కేంద్ర ప్రభుత్వం నుంచి అందాల్సిన ఆర్థిక, సాంకేతిక సహకారంపై ఇరు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. రీజినల్ రింగ్ రోడ్డు, 12 లేన్ ఎక్స్‌ప్రెస్ వే.. తెలంగాణ రవాణా రంగానికి, పారిశ్రామిక వృద్ధికి ఊతమిచ్చే రీజినల్ రింగ్ రోడ్డు పనుల పురోగతిని సీఎం రేవంత్ ప్రధానికి వివరించినట్లుగా తెలుస్తోంది. ఈ ప్రాజెక్టును వేగవంతం



చేసేందుకు అవసరమైన కేంద్ర నిధులను త్వరితగతిన విడుదల చేయాలని కోరారు. దీంతో పాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ' నుంచి ఆంధ్రప్రదేశ్లోని మచిలీపట్నం డీప్ వాటర్ పోర్టు వరకు ప్రతిపాదించిన అత్యంత కీలకమైన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు.

### హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 పనులు, మూసీ ప్రక్షాళన

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు సిద్ధం చేసిన హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్ పనులకు కేంద్ర వాటాను, అవసరమైన నిధులను మంజూరు చేయాలని రేవంత్ రెడ్డి కోరారు. అలాగే హైదరాబాద్ నగర రూపురేఖలను మార్చేలా పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ నది ప్రక్షాళన కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ ఆర్థిక, సాంకేతిక సహకారం అందించాలని పీఎంకు రిక్వెస్ట్ చేశారు. దక్షిణ తెలంగాణకు వరప్రదాయిని అయిన జైపాల్ రెడ్డి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించి కేంద్ర జల సంఘం నుంచి త్వరగా క్లియరెన్స్ ఇప్పించాలని రేవంత్ రెడ్డి, పీఎం మోడీని కోరినట్లుగా తెలుస్తోంది.

## గృహిణులు దేశ నిర్మాతలు.. వారికి నెలకు రూ.30,000 పరిహారం చెల్లించాల్సిందే: సుప్రీం కోర్టు

దేశంలో గృహిణుల శ్రమపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. గృహిణులు దేశ నిర్మాతలు అని, వారు చేసే పనికి కనీసం రూ.30,000 పరిహారం చెల్లించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. రోడ్డు ప్రమాదాల్లో గృహిణులు మరణించినా, వైకల్యం సంభవించినా నెలకు కనీస పరిహారం కింద ఈ మొత్తం చెల్లించాలని సూచించింది. సుప్రీంకోర్టు జడ్జీలు జస్టిస్ సంజయ్ కరోల్, కే కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం తాజా ఆదేశాలు జారీ చేసింది. రోడ్డు ప్రమాదాల్లో ఎవరైనా మరణించినా లేదా వైకల్యం సంభవించినా బాధితుల ఆదాయం వంటి వివరాల ఆధారంగా కూడా ఇన్సూరెన్స్ కంపెనీలు పరిహారం అందిస్తాయి. ఈ నేపథ్యంలో ఒక కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు తాజా ఆదేశాలు జారీ చేసింది. రోడ్డు ప్రమాదాల్లో గృహిణులు మరణిస్తే బాధితులకు నెలకు రూ.30,000 పరిహారం అందించాలని ఆదేశించింది. గృహిణులను దేశ నిర్మాతలుగా అభివర్ణించింది. వారు ఇంటి పని చేస్తూ, పిల్లల్ని, కుటుంబ సభ్యుల్ని చూసుకుంటారని, వారి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని, అంతిమంగా దేశాభివృద్ధికి దోహదపడతారని కోర్టు అభిప్రాయపడింది. వారు ఇంట్లో చేసే పనులతో ఆదాయం సంపాదించకపోయినంతమాత్రాన వారి పనితనానినికి వెల కట్టలేమని కాదని, సగటున కనీసం రూ.30,000 చెల్లించాలని ఆదేశించింది. సాధారణంగా గృహిణులు చేసే పనులకు పరిహారం తక్కువగా వస్తుంటుంది. ఎందుకంటే ఈ పనిని ఇటు కూలీ పనిలాగా కాకుండా, అటు స్కిల్డ్, నాన్ స్కిల్డ్ పనిలాగా కాకుండా చూస్తారు. అందుకే పరిహారం విషయంలో గృహిణులకు తగిన న్యాయం జరగడం లేదు. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలకు అనుగుణంగా ఇకపై గృహిణులు మరణిస్తే వారి కుటుంబాలకు ప్రతి నెలా కనీస పరిహారం అందే అవకాశం ఉంది. 2001లో పంజాబ్‌లో ఒక మహిళ రోడ్డు ప్రమాదంలో మరణించింది. ఆమె తరఫున పరిహారం కోరుతూ భర్త, ముగ్గురు పిల్లలు మోటార్ యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. అనంతరం ఈ అంశం వివిధ కోర్టుల్లో విచారణ జరుగుతూ.. చివరికి సుప్రీంకోర్టు వరకు చేరింది. తాజాగా కోర్టు వారికి అనుకూలంగా, పరిహారం చెల్లించాలని ఆదేశించింది.

## సహారా ఎడారిలో మృత్యు ఘోష

### నీళ్లు లేక 49మంది మృత్యువాత

సహారా

పశ్చిమాఫ్రికాలో అత్యంత విషాదకర ఘటన చోటుచేసుకుంది. సహారా ఎడారిలో తాగేందుకు నీరు దొరక్క దాహంతో 49 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరు ప్రయాణిస్తున్న ట్రక్కు ఆగిపోవడంతో వీరంతా కొన్ని రోజుల పాటు ఎడారిలో నిలిచిపోయినట్లు అధికారులు తెలిపారు. నైజర్ దేశంలో ఈ దిగ్భ్రాంతికర ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నైజర్‌కు చెందిన కొంతమంది తమ బంధువులతో పండుగ చేసుకునేకుందుకు పక్కనే ఉన్న మాలి దేశానికి ట్రక్కులో బయల్దేరారు. ఆ వేడుక ముగించుకొని తిరిగివస్తుండగా.. వీరు ప్రయాణిస్తున్న ట్రక్కు అసమాకా అనే సరిహద్దు ప్రాంతానికి 80 కిలోమీటర్ల దూరంలో ఆగిపోయింది. అయితే, ఈ ప్రాంతం నిర్మానుష్యంగా ఉండటంతో సాయం చేసేవారు దొరకలేదు. డ్రైవర్‌తో పాటు అందులోని ప్రయాణికులు ట్రక్కును మరమ్మతు చేసేందుకు ప్రయత్నించినా ఫలించలేదు. దీంతో వారంతా కొన్ని రోజుల పాటు ఎడారిలోనే ఉండాల్సి వచ్చింది. అప్పటికే వారి వద్ద ఉన్న నీటి నిల్వలు నిండుకున్నాయి. ఎడారిలో నీటి జాడ లేకపోవడంతో వారు దాహంతో అల్లాడిపోయారు. చివరకు ఇద్దరు వ్యక్తులు దాదాపు 50 కిలోమీటర్లకు పైగా కాలినడకన వెళ్లి నీరు తాగి అక్కడినుంచి అసమాకా పట్టణానికి చేరుకున్నారు. అక్కడ అధికారులను కలిసి విషయం చెప్పారు. అప్రమత్తమైన అధికారులు ఘటనా స్థలానికి చేరుకోగా.. హృదయ విదారక దృశ్యాలు కన్పించాయి. ట్రక్కు చుట్టూ డజన్ల కొద్దీ మృతదేహాలు కన్పించాయని అధికారులు తెలిపారు. విపరీతమైన వేడి, ఉక్కపోత, నీరు లేక 49 మంది ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించారు. అయితే, ట్రక్కు ఆగిపోవడానికి కారణమేంటీ, వీరు ఎడారిలో ఎన్ని రోజులు చిక్కుకుపోయారన్న దానిపై స్పష్టత లేదు. సాధారణంగా ఈ ఎడారి జోన్ మీదుగా పౌరులు రాకపోకలు సాగించడం చాలా అరుదని స్థానిక అధికారులు వెల్లడించారు. ఎక్కువ ఆఫ్రికా దేశాల నుంచి యూరప్‌కు వలసవెళ్లేవారు ఈ మార్గాన్ని ఆశ్రయిస్తారని తెలిపారు. గతంలోనూ అనేక మంది ఇసుక వేడి, దాహం, ఆకలితో ఈ మార్గంలో ప్రాణాలు విడిచినట్లు గుర్తుచేసుకున్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్ వైర్లు, ఆయిల్ దొంగతనాలకు పాల్పడుతున్న రోహింగ్యా ముఠా అరెస్ట్

## 12 కేసులను ఛేదించిన నల్లగొండ పోలీసులు.. రూ.7.71 లక్షల నగదు, బైకులు స్వాధీనం



జిల్లాలో ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్ వైర్లు, ఆయిల్‌ను చోరీ చేస్తూ రైతులకు, విద్యుత్ సరఫరా వ్యవస్థకు భారీ నష్టం కలిగిస్తున్న అంతర్రాష్ట్ర రోహింగ్యా ముఠాను నల్లగొండ జిల్లా పోలీసులు విజయవంతంగా అరెస్ట్ చేశారు. గురువారం నల్లగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ కె. శివరాం రెడ్డి ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ముఠా నాయకుడు హమీద్ హుస్సేన్‌తో పాటు జహంగీర్ ఆలం, నూర్ కాసిమ్, నూరుల్ అమీన్, నూరుల్ ఆలం అలియాస్ మహబూబ్ ఆలం అనే మరో నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. నిందితులు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లోని వ్యవసాయ కనెక్షన్ల ట్రాన్స్‌ఫార్మర్లను లక్ష్యంగా చేసుకుని ఈ దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. పట్టుబడిన నిందితులను క్షుణ్ణంగా విచారించడం ద్వారా నార్కట్‌పల్లి, మాడ్గులపల్లి, చిట్యాల, వేములపల్లి, వాడపల్లి, పోచంపల్లి, యాదగిరిగుట్ట, రామన్నపేట, భువనగిరి తదితర ప్రాంతాల్లో నమోదైన మొత్తం 12 దొంగతనాల కేసులను పోలీసులు ఛేదించారు. ఈ ముఠా రాత్రి సమయాల్లో నిర్మానుష్య ప్రాంతాల్లోని ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి, లోపలి విలువైన రాగి తీగలను, ఆయిల్‌ను గుట్టుచప్పుడు కాకుండా దొంగిలించి విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది.అరెస్ట్ చేసిన నిందితుల వద్ద నుంచి రూ.7.71 లక్షల దొంగతనం సొమ్మును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు నేరాలకు ఉపయోగించిన రూ.2 లక్షల విలువైన మూడు మోటార్‌సైకిళ్లు, వైర్ కట్టర్లు, పానాలు, హ్యాండ్ గ్లౌజులు తదితర సామగ్రిని కూడా జప్తు చేశారు. ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్ వైర్లు, ఆయిల్‌ను చోరీ చేయడం వల్ల క్షేత్రస్థాయిలో రైతులకు సాగునీటి సరఫరా నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అలాగే విద్యుత్ సంస్థకు కూడా గణనీయమైన ఆర్థిక నష్టం వాటిల్లుతోందని అధికారులు పేర్కొన్నారు. అన్నదాతలను ఇబ్బంది పెట్టే ఇలాంటి నేరస్థులపై ఉక్కుపాదం మోపుతామని పోలీసులు స్పష్టం చేశారు.రైతాంగానికి మరియు విద్యుత్ శాఖకు సవాలుగా మారిన ఈ క్లిష్టమైన కేసును చాకచక్యంగా వ్యవహరించి, అత్యంత వేగంగా ఛేదించిన సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ జితేందర్ రెడ్డి, సీఐ నాగరాజు, ఎస్ఐలు సతీష్ వర్మ, విష్ణుమూర్తి మరియు వారి పోలీసు సిబ్బంది బృందాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రత్యేకంగా అభినందించి పురస్కారాలను ప్రకటించారు.

# ఏపీ లిక్కర్ కుంభకోణం కేసు.. రాజ్ కెసిరెడ్డిని అరెస్ట్ చేసిన ఈడీ


ఏపీ లిక్కర్ స్కామ్' కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేసింది. ఈ అరెస్టుకు ముందు తెలుగు రాష్ట్రాల్లోని పలువురు ప్రముఖుల ఇళ్లు, కార్యాలయాలపై ఈడీ ఏకకాలంలో భారీ దాడులు నిర్వహించింది. రాజ్ కెసిరెడ్డితోపాటు మరో ఆరుగురు కీలక వ్యక్తుల నివాసాల్లో సోదాలు చేసింది. వీటిలో ఏపీఎస్‌బీసీఎల్ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ వాసుదేవ రెడ్డి, ఆయన బంధువు నరసింహారెడ్డి, మాజీ మంత్రి



కారుమూరి నాగేశ్వరరావు తదితరులకు చెందిన కార్యాలయాలు, నివాస ప్రాంగణాలు ఉన్నాయి.ఈ స్కామ్‌కు సంబంధించి ఈడీ నమోదు చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ లో మొత్తం 33 మందిని నిందితులుగా చేర్చారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ భారీ మద్యం కుంభకోణం జరిగినట్లు ఈడీ ప్రాథమిక ఆధారాలు సేకరించింది. డిస్టిలరీలు, మద్యం సరఫరాదారుల నుంచి వేల కోట్ల రూపాయలను లంచాల రూపంలో అక్రమంగా వసూలు చేశారని ఈడీ స్పష్టంచేసింది. దాదాపు రూ.3,200 కోట్ల రూపాయలను లంచాల రూపంలో వసూలు చేసి, వాటిని పట్టుబడకుండా ఉండేందుకు పలు నకిలీ, షెల్ కంపెనీల ద్వారా చేతులు మార్చారని ఈడీ గుర్తించింది.ఈ మద్యం సిండికేట్ వెనుక ఉన్న అసలు దొంగలు ఎవరు..? ఈ వేల కోట్ల రూపాయల హవాలా డబ్బు చివరికి ఎవరి జేబుల్లోకి వెళ్ళింది..? అనే కోణంలో ఈడీ విచారణను మరింత వేగవంతం చేసింది.

# ప్రభుత్వం స్పందించాల్సిన తీరు ఇదేనా..? ఖమ్మం బాలిక ఘటనపై హరీశ్ రావు

ఖమ్మంలో మైనర్ అమ్మాయిపై జరిగిన సంఘటనపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం చాలా బాధాకరమని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఈ విషయమై ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గత 4 రోజుల క్రితం ఖమ్మం పట్టణంలో జరిగిన ఘటన అత్యంత హృదయ విదారకమైన ఘటన. సభ్య సమాజం తలదించుకోవాల్సిన పరిస్థితి. అది అనుభవించిన వాళ్లకు ఆ కుటుంబానికి ఎంత దుఖం ఉంటుందో ఒకసారి మన గుండె మీద చేయి వేసుకొని ఆలోచిస్తే తెలిసి వస్తుంది. దీన్ని ప్రతీ ఒక్కరు కూడా ఖండించాల్సిన అవసరం ఉంది.ఇటువంటి సంఘటనలు పునరావృతం



కాకుండా ప్రభుత్వం, సమాజం, అందరూ కూడా ఆలోచించాల్సిన అవసరముందన్నారు హరీశ్ రావు. పాపం 12 ఏండ్ల స్కూల్‌కు వెళ్లే అమ్మాయి.. అభం శుభం తెలియని అమ్మాయి మీద ఇలాంటి సంఘటనలు జరిగితే ఇంతకు మనమెక్కడున్నాం. ఎటు పోతున్నామని బాధ కలుగుతుంది. కనీసం సంఘటన జరిగిన తర్వాత కూడా ప్రభుత్వ స్పందన ఎట్లా ఉందంటే చాలా బాధగా ఉంది. 12 ఏండ్ల అమ్మాయిపై ఇలాంటి సంఘటన జరిగితే ప్రభుత్వం స్పందించాల్సిన తీరు ఇదేనా..? అని నేనడుగుతున్నానన్నారు. అమ్మాయి తిరిగి నడవలేని పరిస్థితిలో ఉన్నది. అమ్మాయికి బీఆర్‌ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుంది. ఇటువంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ఉండాలంటే ఫాస్ట్ ట్రాక్ కోర్టు పెట్టి, ఇలాంటి దారుణాలకు పాల్పడే మృగాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# బెంగాల్ దీదీ అడుగులు

## రాహుల్ గాంధీ తో రహస్య చర్చలు

## మమతా బెనర్జీకి కాంగ్రెస్ పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలి పదవి?

## బీజేపీని ఢీకొట్టేందుకు ప్రతిపక్షాల మధ్య ఐక్యత అవసరమన్న రాహుల్

## ఇండియా కూటమి సమావేశం అనంతరం వేగంగా సమీకరణాలు

పశ్చిమ బెంగాల్లో ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత టీఎంసీలో అంతర్గత విభేదాలు, తిరుగుబాట్లు తీవ్రరూపం దాల్చాయి. పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ముఖ్య నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. ఒకప్పుడు మమతా బెనర్జీకి అత్యంత ఆప్తులుగా ఉన్నవారు సైతం ఇప్పుడు తృణమూల్కు గుడ్బై చెబుతున్నారు. ఎన్నికల అనంతర పరిస్థితులు, బీజేపీ నుంచి పెరుగుతున్న రాజకీయ ఒత్తిళ్లు, నాయకులపై దాడులు, అంతర్గత తిరుగుబాట్లు వెరసి మమతా బెనర్జీకి పెద్ద తలనొప్పిగా మారాయి. ఈ తీవ్రమైన సంక్షోభం నుంచి పార్టీని గట్టెక్కించే మార్గాలపై చర్చించేందుకే ఆమె ఢిల్లీ వేదికగా కాంగ్రెస్ అధిష్టానంతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ భేటీల సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ.. మమతా బెనర్జీ ముం దు ఒక కీలకమైన ప్రతిపాదనను ఉంచినట్లు తెలు స్తోంది. పశ్చిమ బెంగాల్లో బీజేపీ ప్రభావాన్ని సమర్థ వంతంగా ఎదుర్కొని, జాతీయ స్థాయిలో ప్రతిపక్షాలను బలోపేతం చేయాలంటే టీఎంసీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయడమే సరైన మార్గమని సోనియా సూచించారు. అయితే, ఈ ప్రతిపాదనపై మమతా బెనర్జీ తక్షణమే ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. పార్టీని విలీనం చేస్తే భవిష్యత్తులో నాయకత్వ బాధ్యతలు ఎలా ఉంటాయనే దానిపై కొన్ని సందేహాలు వ్యక్తం చేసిన మమత, ఆలోచించు కోవడానికి కాంగ్రెస్ అధిష్టానాన్ని కొంత సమయం కోరినట్లు విశ్వసనీయ సమాచారం. కీలక బాధ్యతలు అప్పగించేందుకు అంగీకారం ఈ విలీన ప్రక్రియను సుగమం చేసేందుకు కాంగ్రెస్ ఒక ఆకర్షణీయమైన కార్యాచరణ ప్రణాళికను కూడా సిద్ధం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. దీని ప్రకారం, విలీనానికి అంగీకరిస్తే మమతా బెనర్జీకి కాంగ్రెస్ పార్టీలో జాతీయ ఉపాధ్యక్షురాలి పదవిని ఇవ్వడానికి సోనియా




గాంధీ హామీ ఇచ్చారు. అలాగే, టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీకి కాంగ్రెస్ పార్టీలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా కీలకమైన బాధ్యతలు అప్పగించేందుకు అంగీకారం కుదిరింది. ఇదే తరుణంలో అభిషేక్ బెనర్జీ, లోక్ సభప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో గంటన్నరకు పైగా ఏకాంతంగా జరిపిన చర్చలు సైతం చాలా ఫలవంతంగా, నిర్మాణాత్మకంగా సాగినట్లు వారి సన్నిహిత వర్గాలు వెల్లడించాయి.

### భారత రాజకీయాల్లో ఆసక్తికరంగా..

టీఎంసీలో అంతర్గత సంక్షోభం రోజురోజుకూ ముదురుతోందనడానికి స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. బుధవారమే టీఎంసీ రాజ్యసభ సభ్యురాలు సుష్మితా దేవ్ “రెండు పడవలపై ప్రయాణం చేయలేను” అంటూ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. అంతకుముందే మరో ఎంపీ సుఖేందు శేఖర్ రాయ్ కూడా పార్టీ పాలనపై తీవ్ర విమర్శలు చేస్తూ తప్పుకున్నారు. దీనికి తోడు, సుమారు 20 మంది టీఎంసీ లోక్సభ ఎంపీలు పార్లమెంట్లో తమకు ప్రత్యేక సీటింగ్ ఏర్పాట్లు చేయాలని కోరడం కలకలం రేపుతోంది. బెంగాల్ అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని తిరుగుబాటు వర్గ ఎంపీ కాకోలి ఘోష్ దస్తిదార్ ప్రకటించడం పార్టీలో తిరుగుబాటును స్పష్టం చేస్తోంది. అయితే, కాంగ్రెస్లో టీఎంసీ విలీనం కాబోతోందంటూ జాతీయ మీడియాలో వస్తున్న కథనాలను తృణమూల్ కాంగ్రెస్ వర్గాలు ప్రస్తుతానికి తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఈ భేటీలు కేవలం 'ఇండియా' కూటమిని బలోపేతం చేయడానికి, 2029 లోక్సభ ఎన్నికల కోసం ఉమ్మడి వ్యూహాన్ని రూపొందించడానికి మాత్రమేనని వారు స్పష్టం చేస్తున్నారు. ప్రతిపక్షాల మధ్య సమన్వయాన్ని సంస్థాగత విలీనంగా భావించకూడదని టీఎంసీ నేతలు చెబుతున్నప్పటికీ.. మారుతున్న రాజకీయ సమీకర ణాలు, అంతర్గత సంక్షోభాల నేపథ్యంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్-టీఎంసీల బంధం ఏ మలుపు తిరు తిరుగుతుందనేది ఇప్పుడు భారత రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది.

### టీఎంసీ, కాంగ్రెస్ కు ఉమ్మడి చరిత్ర

టీఎంసీ, కాంగ్రెస్లకు ఉమ్మడి చరిత్ర ఉంది. మమతా బెనర్జీ కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి 1998లో తృణమూల్ కాంగ్రెస్ ను స్థాపించారు. 2011లో పశ్చిమ బెంగాల్లో లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని ఓడించడానికి కాంగ్రెస్, టీఎంసీ కలిసి పనిచేశాయి, కానీ మరుసటి ఏడాదే వారి పొత్తు విచ్ఛిన్నమైంది. ఆ తర్వాత, 2024 లోక్సభ ఎన్నికలకు ముందు ఇండియా కూటమిలో భాగస్వాములయ్యారు. సోనియా గాంధీతో మమతా బెనర్జీ సమావేశమైన తర్వాత ఈ పార్టీల మధ్య సంబంధాలు మరింత బలపడతాయనే ఊహాగానాలు మొదలయ్యాయి.

# రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దార్, ఆర్‌డీఓ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు: మంత్రి పొంగులేటి

రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో ఆర్‌డీఓ, తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార ‌ పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ భవనాలను హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించనున్నట్లు ఆయన వెల్లడించారు.గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ ‌ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతమ్ తదితరులతో కలిసి మంత్రి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అద్దె భవనాల్లో నడుస్తున్న, శిథిలావస్థకు చేరిన కార్యాలయాల వివరాలను ఈ సందర్భంగా సేకరించారు.ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగడం సరైంది కాదని, ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఇందులో భాగంగా మొదటి దశలో అద్దె భవనాల్లో, శిథిలావస్థలో ఉన్న 125 తహసీల్దార్ కార్యాలయాలకు, 11 ఆర్‌డీఓ కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలను నిర్మిస్తామని చెప్పారు. ఇందుకు అవసరమైన స్థలాలను తక్షణమే గుర్తించి, నిర్మాణ పనులు వీలైనంత త్వరితగతిన



ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండేలా తక్కువ ఖర్చుతో నిర్మిస్తామని, ముఖ్యమంత్రితో చర్చించి ఈ డిజైన్లకు తుది రూపు ఇస్తామని తెలిపారు. అవసరమైన చోట్ల మరమ్మతులు చేపట్టడానికి నిదికలు అందించాలని రెవెన్యూ సెక్రటరీని ఆదేశించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్యవంతంగా లేకపోవడంతో పాటు చాలా వరకు అద్దె భవనాల్లోనే కొనసాగాయని మంత్రి విమర్శించారు. గత ప్రభుత్వం ముందుచూపు, ప్రణాళికాబద్ధత లేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందని, కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలోకి వచ్చేలా రూపకల్పన చేసిందని ఆక్షేపించారు. అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులను మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేశామని గుర్తుచేశారు.స్టాంప్స్ ‌ రిజిస్ట్రేషన్ శాఖలో అత్యాధునిక వసతులతో సమీకృత భవనాల నిర్మాణానికి ఇప్పటికే శ్రీకారం చుట్టామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్‌ఆర్) పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సమీకృత భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్-మల్కాజిగిరి, పఠాన్‌చెరు, కోహెడలలో భవనాలకు శంకుస్థాపనలు పూర్తయి పనులు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సంబంధించి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ల సంఖ్యకు అనుగుణంగా భవనాలు నిర్మిస్తామన్నారు. ఇందులో భాగంగా రెండు డీఐజీ, నాలుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్, 52 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 4 వేల నుంచి 10 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఒకే నమూనాలో నిర్మించబోతున్నట్లు వివరించారు. మరోవైపు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాల గుర్తింపు ప్రక్రియ ముమ్మరంగా సాగుతోందని, దీనిపై త్వరలోనే జిల్లా కలెక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు.

# ఎఫ్-లైన్ పెండింగ్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి: అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి

భూముల సర్వేకు సంబంధించిన ఎఫ్-లైన్ పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగా సేవా హామీ చట్టం గడువును దాటిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సహాయ సంచాలకులు సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ (ఏడీ, ఎస్ఎల్ఆర్) ఆధ్వర్యంలో జిల్లాలోని మండల సర్వేయర్లు, డీఐఓఎస్‌లతో గురువారం ఆయన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా ఎఫ్-లైన్‌కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల ప్రస్తుత స్థితిగతులను ఆయన క్షుణ్ణంగా



సమీక్షించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి మాట్లాడుతూ, సేవా హామీ చట్టం గడువును దాటిన బి కేటగిరీ దరఖాస్తులపై ప్రత్యేకంగా చర్చించారు. తదుపరి సమీక్ష సమావేశం నాటికి క్షేత్రస్థాయిలో ఉన్న అన్ని పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు లేదా ఆరోపణలకు తావు లేకుండా పారదర్శకతతో పని చేయాలని సూచించారు. దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో వేగం, నాణ్యత, పారదర్శకతకు మొదటి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ సేవలను సకాలంలో ప్రజలకు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో సహాయ సంచాలకులు సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ రాంరెడ్డి, జిల్లాలోని వివిధ మండలాల సర్వేయర్లు, డీఐఓఎస్‌లు మరియు సంబంధిత రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కవిత పార్టీ పేరుపై పెద్ద ట్విస్ట్.. టీఆర్ఎస్ మాదేనంటూ ఈసీకి భారీగా అభ్యంతరాలు




తెలంగాణ రాజకీయాల్లో టీఆర్ఎస్ పేరు కోసం రాజకీయ పార్టీల మధ్య టైటిల్ వార్ ముదురుతోంది. టీఆర్ఎస్ పేరు వచ్చేలా తెలంగాణ రక్షణ సేన పేరుతో కల్వకుంట్ల కవిత ప్రకటించిన పార్టీ పేరుపై పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తం అయినట్లు తెలుస్తోంది. తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పేరుపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే చెప్పాలంటూ న్యూస్ పేపర్లలో కవిత ఇచ్చిన యాడ్స్ పై దాదాపు 700 అభ్యంతరాలు అందినట్లు తెలుస్తోంది.

**సోలాపూర్ నేత దరఖాస్తుతో కొత్త ట్విస్ట్!**

కవిత తన పార్టీ పేరును అధికారికంగా ప్రకటించాడనికి ఒక రోజు ముందే మహారాష్ట్రలోని సోలాపూర్ కు చెందిన దయానంద్ మహాదేవ్ మామ్వాల్ "తెలంగాణ రాష్ట్రసామాజిక సేన" అనే పార్టీ పేరు కోసం కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించినట్లు తెలుస్తోంది. కవిత ప్రకటించిన తెలంగాణ రక్షణ సేన, దాయానంద్ దరఖాస్తు చేసుకున్న తెలంగాణ రాష్ట్రసామాజిక సేన రెండు పార్టీల సంక్షిప్త నామం టిఆర్ఎస్ ఒక్కటే కావడంతో ఈసీ వద్ద టైటిల్ వార్ మొదలైందనే చర్చ జరుగుతోంది.రాజకీయాల్లో సొంత వేదిక ఏర్పాటు చేసుకోవాలని గత కొంత కాలంగా కసరత్తు చేసుకున్న కవితకు పార్టీ పేరు విషయంలో అడ్డంకులు తప్పడం లేదు. గత నెలలో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ సమయంలో కవిత తన నోటితో మన పార్టీ పేరు టీఆర్ఎస్ ప్రకటించగా ఆ వేదికపై ఏర్పాటు చేసిన స్క్రీన్లపై మాత్రం తెలంగాణ రాష్ట్ర సేన అని ప్రదర్శించారు. ఆ తర్వాత కొన్ని రోజులకే తెలంగాణ రక్షణ సేనగా ప్రకటించారు. దీంతో రోజుల వ్యవధిలోనే పార్టీ పేరు మారడం సంచలనంగా మారింది. ఈ క్రమంలో మరోసారి అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో కవిత కొత్త పార్టీకి టిఆర్ఎస్ అనే పేరు కొనసాగబోతోందా లేదా అనేది ఉత్కంఠగా మారింది.

## 2047 వరకు మోదీయే ప్రధాని..

### భారత్ను విశ్వగురు స్థానంలో నిలబెట్టడం ఖాయం

### మీనాక్షి నటరాజన్ వ్యవహారం ఎన్నికల కమిషన్ పరిధిలోనిది.. : కేంద్ర మంత్రి బండి సంజయ్




నరేంద్రమోదీ 2047 వరకు ప్రధానిగా కొనసాగుతారని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. భారత్ను విశ్వగురు స్థానంలో నిలబెట్టే వరకు మోదీ విశ్రమించబోరన్నారు. ప్రధానిగా 4,398 రోజులు పూర్తి చేసుకుని జవహర్లాల్ నెహ్రూ రికార్డును మోదీ తిరగరాశారన్నారు. కరీంనగర్ లోని శ్రీమహాశక్తి ఆలయంలో బుధవారం స్థానిక నాయకులతో కలిసి బండి సంజయ్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నెహ్రూ పాలనలో అవినీతి, అరాచకాలు, బంధుప్రీతి కొనసాగిందని విమర్శించారు.కానీ మోదీ పాలన అందుకు భిన్నంగా కానీ మోదీ పాలన అందుకు భిన్నంగా నిజాయితీ, నిబద్ధతతో కొనసాగుతోందన్నారు.మోదీ 12 ఏండ్ల పాలనలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయట పడేశారని చెప్పారు. రోడ్లు, రైల్వే, ఎయిర్, టెలి కమ్యూనికేషన్ రంగాల్లో అనూహ్యమైన ప్రగతి సాధించారని, అవినీతికి తావులేకుండా సమాజంలో అట్టడుగునున్న వ్యక్తికి కూడా సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని చెప్పారు. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ ఎన్నికల కమిషన్ పరిధిలోని అంశమని అభిప్రాయపడ్డారు.సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్రావు పాల్గొన్నారు.

## మీనాక్షి నటరాజన్ పిటీషన్ విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు

మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ ను రిటర్నింగ్ ఆఫీసర్ తిరస్కరించిన సంగతి తెలిసిందే. మీనాక్షి నామినేషన్రిటర్నింగ్ ఆఫీసర్ తిరస్కరించిన సంగతి తెలిసిందే. మీనాక్షి నామినేషన్ తిరస్కరణపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది కాంగ్రెస్.నామినేషన్ను తిరస్కరించిన రిటర్నింగ్ ఆఫీసర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ అత్యవసర విచారణ జరపాలని కోరింది.మీనాక్షిపై తెలంగాణలో అసలు క్రిమినల్ కేసే లేదని, కేవలం కోర్టు నోటీసు మాత్రమే ఉందని పిటిషన్లో పేర్కొంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పిటిషన్ పై విచారణకు అంగీకరించింది సుప్రీంకోర్టు.గురువారం (జూన్ 11) ఈ పిటిషన్ పై విచారణకు అంగీకారం తెలిపిన సుప్రీంకోర్టు తక్షణ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని పేర్కొంటూ విచారణను శుక్రవారానికి (జూన్12) వాయిదా వేసింది.మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కేసీ వేణుగోపాల్, జైరామ్ రమేశ్, అభిషేక్ మను సింఘ్వీ తదితరులు ఎన్నికల సంఘాన్ని బుధవారం కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ అభిషేక్ మను సింఘ్వీ మాట్లాడుతూ.. రిటర్నింగ్ ఆఫీసర్ నిర్ణయం చట్టబద్ధంగా లేదన్నారు.

# డ్రగ్స్, గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపాలి: మంత్రి జూపల్లి కృష్ణారావు



తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని, మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. బండ్లగూడ జాగీర్లోని ఎక్సైజ్ అకాడమీలో గురువారం నిర్వహించిన అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ల దీక్షాంత్ పరేడ్ (పాసింగ్ అవుట్ పరేడ్)కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విధుల్లోకి చేరుతున్న నూతన అధికారులు ప్రజాసేవ, కర్తవ్యనిష్ఠ, నిజాయితీలను తమ సేవా జీవితానికి మార్గదర్శక సూత్రాలుగా మలచుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు ఈ సందర్భంగా ఆయన పురస్కారాలను అందజేశారు.ఆరు నెలల పాటు కఠోర సంస్థాగత శిక్షణను విజయ వంతంగా పూర్తి చేసుకున్న 28 మంది అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు, 89 మంది ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లతో కలిపి మొత్తం 117 మంది అధికారులు ఈ దీక్షాంత్ పరేడ్లో పాల్గొన్నారు. ఈ మొత్తం బ్యాచ్లో 33 మంది మహిళా అధికారులు ఉండటం విశేషం. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ, ఎక్సైజ్ శాఖ అంటే కేవలం ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే విభాగం మాత్రమే కాదని, యువతను వ్యసనాల బారిన పడకుండా కాపాడి, సమాజాన్ని మాదకద్రవ్యాల ముప్పు నుంచి రక్షించే అత్యంత కీలకమైన శాఖ అని స్పష్టం చేశారు. ఒకప్పుడు నాటుసారా, గుడుంబా,దేశీదారు, కల్తీ కల్లు ప్రధాన సవాళ్లుగా ఉండేవని, కానీ నేడు గంజాయి, సింథటిక్ డ్రగ్స్, ఆన్లైన్ నార్కోటిక్ నెట్వర్క్లు కొత్త సవాళ్లుగా మారాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ అనేవి కుటుంబాలను విచ్ఛిన్నం చేసే సామాజిక విపత్తని, అధికారులు స్వాధీనం చేసుకునే ప్రతి డ్రగ్స్ ప్యాకెట్ వెనుక ఒక యువకుడి భవిష్యత్తు ఉంటుందని, కాబట్టి అధికారుల విధులు కేవలం కేసుల నమోదుతో ముగిసిపోకుండా, సమాజాన్ని రక్షించడంతోనే ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు. నేరగాళ్లు సాంకేతికతను వాడుకుంటూ కొత్త మార్గాల్లో నేరాలకు పాల్పడుతున్న తరుణంలో, వారిని ఎదుర్కొనేందుకు అధికారులు కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అస్త్రంగా మార్చుకోవాలని మంత్రి సూచించారు. డ్రగ్స్ నెట్వర్క్లను ఛేదించేందుకు తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి నిఘా విధానాలను తీసుకువస్తున్నట్లు ప్రకటిస్తూ, కృత్రిమ మేధస్సు (ఏఐ), డేటా అనలిటిక్స్ సాయంతో నిఘా వ్యవస్థలను బలోపేతం చేస్తామన్నారు. అలాగే డ్రోన్ సర్వైలెన్స్ ద్వారా గంజాయి సాగు, అక్రమ సారా కేంద్రాలను క్షేత్రస్థాయిలో గుర్తించవచ్చని, మొబైల్ యాప్స్, జీపీఎస్ ట్రాకింగ్ ద్వారా రవాణాన్ని పర్యవేక్షిస్తూ, సోషల్ మీడియా ఇంటెలిజెన్స్ సాయంతో డ్రగ్స్ నెట్వర్క్లను ముందే పసిగట్టడం సాధ్యమవుతుందని వివరించారు.రాష్ట్రంలోలోకి మాదకద్రవ్యాలు ప్రవేశించకుండా అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అక్రమార్కులు ఎంతటి వారైనా సరే చట్టం ముందు మోకరిల్లేలా నిర్దాక్షిణ్యంగా వ్యవహరించాలని మంత్రి స్పష్టం చేశారు. నిజామాబాద్లో గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో ప్రాణత్యాగం చేసిన కానిస్టేబుల్ సౌమ్య ధైర్యసాహసాలను కొత్త అధికారులు స్ఫూర్తిగా తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అడిషనల్ కమిషనర్ ఖురేషీ, అకాడమీ డైరెక్టర్ సురేష్, జాయింట్ కమిషనర్ అంజన్రావు, జాయింట్ డైరెక్టర్ శశిధర్రెడ్డి, చీఫ్ డ్రిల్ ఇన్స్పెక్టర్ రంగారెడ్డిలతో పాటు ఇతర ఉన్నతాధికారులు, శిక్షణార్థుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యూరప్‌లో భారత్ సరికొత్త వ్యూహం

## మోదీ స్లోవేకియా పర్యటన ప్రాధాన్యత



భారత విదేశాంగ విధానంలో మధ్య మరియు తూర్పు యూరప్ దేశాలకు ప్రాధాన్యత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, భారత ప్రధాని నరేంద్ర మోదీ జూన్ పదమూడు నుండి పద్దెనిమిది వరకు ఫ్రాన్స్, స్లోవేకియా దేశాల్లో ఐదు రోజుల పర్యటన చేపట్టనున్నారు. ఈ పర్యటనలో ఫ్రాన్స్‌కు ఎప్పటిలాగే ఎక్కువ ప్రాధాన్యత లభిస్తున్నప్పటికీ, స్లోవేకియా పర్యటనపై అంతర్జాతీయ వర్గాల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఎందుకంటే ఒక భారత ప్రధానమంత్రి స్లోవేకియాను ద్వైపాక్షికంగా సందర్శించడం ఇదే తొలిసారి కావడం విశేషం. భారత విదేశాంగ వ్యూహంలో ఈ చిన్న యూరోపియన్ దేశానికి పెరుగుతున్న ప్రాధాన్యతపై ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. సుమారు యాభై ఐదు లక్షల జనాభా కలిగిన స్లోవేకియా భౌగోళికంగా చిన్న దేశమే అయినప్పటికీ, యూరప్ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన స్థానాన్ని సంపాదించుకుంది. ముఖ్యంగా ఆటోమొబైల్ తయారీ రంగంలో ఈ దేశం ప్రపంచవ్యాప్తంగా అగ్రస్థానంలో ఉంది. తలసరి కార్ల ఉత్పత్తిలో ప్రపంచంలోనే మొదటి స్థానాల్లో నిలుస్తున్న ఈ దేశంలో అనేక అంతర్జాతీయ వాహన తయారీ సంస్థలు తమ భారీ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేశాయి. దీనివల్ల ఆటోమొబైల్, ఇంజనీరింగ్, అధునాతన తయారీ రంగాలకు స్లోవేకియా ఒక ముఖ్యమైన కేంద్రంగా మారింది.భారతదేశం ప్రస్తుతం మేక్ ఇన్ ఇండియా, పారిశ్రామిక విస్తరణ, ప్రపంచ సరఫరా గొలుసుల్లో కీలక భాగస్వామ్యం వంటి ప్రతిష్టాత్మక లక్ష్యాలతో ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో స్లోవేకియాతో ఏర్పడే భాగస్వామ్యం భారత తయారీ రంగానికి కొత్త అవకాశాలను తీసుకురాగలదని నిపుణులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఆటోమొబైల్, ఇంజనీరింగ్, ఎలక్ట్రిక్ వాహనాలు, అధునాతన సాంకేతిక రంగాలలో పెట్టుబడులు, సాంకేతిక సహకారం పెరిగేందుకు ఈ పర్యటన ఎంతగానో దోహదపడుతుంది. ఇటీవల కాలంలో భారతదేశం తన యూరప్ వ్యూహాన్ని మరింత విస్తరించి, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ వంటి సంప్రదాయ భాగస్వామ్య దేశాలతో పాటు మధ్య, తూర్పు యూరప్ దేశాలతోనూ సంబంధాలను బలోపేతం చేసేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఈ వ్యూహంలో భాగంగానే స్లోవేకియాకు ప్రత్యేక ప్రాధాన్యం లభిస్తోంది. అంతేకాకుండా స్లోవేకియా యూరోపియన్ యూనియన్, నాటో సభ్యదేశం కావడం కూడా భారత్‌కు వ్యూహాత్మకంగా ఎంతో కీలకం. ఈ దేశంతో బలమైన సంబంధాలు ఏర్పడితే యూరప్ మార్కెట్లలో భారత సంస్థలకు మరింత ప్రాముఖ్యత లభించడంతో పాటు, పెట్టుబడులు, సాంకేతికత, రక్షణ, ఆవిష్కరణ రంగాల్లో పరస్పర సహకారం పెరుగుతుంది. ప్రపంచ ఆర్థిక, భౌగోళిక రాజకీయ పరిస్థితులు వేగంగా మారుతున్న నేపథ్యంలో కొత్త భాగస్వామ్యాలను అన్వేషించే దిశగా భారత్ అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీ స్లోవేకియా పర్యటన కేవలం ఒక దౌత్యపరమైన కార్యక్రమం మాత్రమే కాదు, భారతదేశం రూపొందిస్తున్న విస్తృత యూరప్ వ్యూహంలో ఒక కీలక మైలురాయిగా నిలిచిపోనుంది. చిన్న దేశమైనప్పటికీ, భవిష్యత్ ఆర్థిక, పారిశ్రామిక భాగస్వామ్యాల్లో స్లోవేకియా భారత్‌కు ఒక ముఖ్యమైన భాగస్వామిగా మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# నిరుద్యోగులను వంచించడమే..

## 5 వేల ఉద్యోగాలతో నోటిఫికేషన్ విడుదలపై హరీశ్ రావు

పోలీసు ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న నిరుద్యోగ యువత, గురువారం నాడు హైదరాబాద్ లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు కలిసి.. నోటిఫికేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయంపై వినతి పత్రం సమర్పించారు. నిరుద్యోగుల ఆవేదనను సావధానంగా విన్న హరీశ్ రావు , కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన ఓ ప్రెస్ మీట్ విడుదల చేశారు. తాము అధికారంలోకి వస్తే ఏటా 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్, రెండున్నరేళ్లు గడుస్తున్నా కనీసం 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేకపోయిందని హరీశ్ రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో ఒకేసారి 16 వేలు, 17 వేల చొప్పున భారీగా నోటిఫికేషన్లు పోలీస్ శాఖలో ఇచ్చామని, కేవలం పోలీస్ శాఖ లోనే దాదాపు 48 వేల పోస్టులు భర్తీ చేసామని ఆయన గుర్తుచేశారు.రాష్ట్రంలో 19,000 పోలీసు పోస్టులు ఖాళీగా ఉన్నాయని స్వయంగా ముఖ్యమంత్రి, డీజీపీ చెబుతుంటే.. కేవలం 5 వేల ఉద్యోగాలతోనే నోటిఫికేషన్ ఇస్తామనడం నిరుద్యోగులను వంచించడమేనని హరీశ్ రావు విమర్శించారు. తక్షణమే మొత్తం 19 వేల ఖాళీల భర్తీకి ఒకేసారి నోటిఫికేషన్ ఇవ్వాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

**గ్రామీణ యువతకు తీవ్ర**

**అన్యాయం..**

కేవలం 5 వేల పోస్టులకే నోటిఫికేషన్ ఇస్తే, అందులో 2 వేల పోస్టులు హైదరాబాద్ పరిధిలోకే వెళ్లిపోతాయని.. మిగిలిన పోస్టుల్లో గ్రామీణ ప్రాంతాలకు, రిజర్వేషన్ల ప్రకారం ఒక్కో కులానికి ఒక్క పోస్టు కూడా దక్కదని, దీనివల్ల గ్రామీణ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ప్రభుత్వాన్ని హరీశ్ రావు హెచ్చరించారు. ఈ రెండున్నర సంవత్సరాలుగా నోటిఫికేషన్లు లేక లక్షలాది మంది యువత వయోపరిమితి దాటిపోయి అర్హత కోల్పోతున్నారని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుదించిన ఏజ్ లిమిట్ ను వెంటనే రద్దు చేసి, బీఆర్ఎస్ హయాంలో ఉన్నట్లుగానే కానిస్టేబుల్ కు 36 ఏళ్లు, ఎస్సైకి 38 ఏళ్ల గరిష్ట వయోపరిమితిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఈవెంట్స్ లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు కఠినతరం చేయడం పట్ల హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఐదు ఈవెంట్లలో మూడింటికి అర్హత సాధిస్తే సరిపోయేదని, కానీ ఇప్పుడు లాంగ్ జంప్, షాట్ పుట్ లలో దూరం పెంచి మూడింటికి మూడు క్వాలిఫై కావాలనడం అన్యాయమన్నారు. వెంటనే పాత విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేశారు.

**వేలాది మంది అభ్యర్థులు సన్నద్ధమవుతున్నా..**

ఎన్నికల మేనిఫెస్టోలో జాబ్ అప్లికేషన్లకు ఫీజు ఉండదని హామీ ఇచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు వేల రూపాయలు ఫీజుల రూపంలో వసూలు చేస్తూ నిరుద్యోగుల నడ్డి విరుస్తోందని దుయ్యబట్టారు. మేనిఫెస్టోలో చెప్పినట్లుగానే తక్షణం అప్లికేషన్ ఫీజు లేకుండా స్వీకరించాలని డిమాండ్ చేశారు. దిల్ సుఖ్ నగర్, అశోక్ నగర్ లాంటి ప్రాంతాల్లో వేలాది మంది అభ్యర్థులు సన్నద్ధమవుతున్నా ఈవెంట్స్ ప్రాక్టీస్ కోసం సరైన గ్రౌండ్స్ లేవని, వారికి ప్రతిరోజూ కొంత సమయం పాటు సమీపంలోని పోలీసు లేదా ఇతర గ్రౌండ్స్ కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, 19 వేల పోస్టులతోపాటు మేనిఫెస్టోలో చెప్పిన 2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు సాధించేదాకా బీఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తామని హరీశ్ రావు నిరుద్యోగ యువతకు భరోసా ఇచ్చారు




PRGI NO: TGTEL/25/A5514
7
హైదరాబాద్
శుక్రవారం,
12 జూన్ 2026
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
సినిమా
CINEMA




# 'ఇరుముడి' ఓ అందమైన జ్ఞాపకం

రవితేజ కథానాయకుడిగా రూపొందుతున్న తాజా కుటుంబ కథా చిత్రం 'ఇరుముడి'. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మాతలు. ప్రియా భవానీ శంకర్ కథానాయిక. ఆగస్ట్ 21న ప్రేక్షకుల ముందుకురానుంది. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. ఇటీవల విడుదల చేసిన గ్లింప్స్‌కు మంచి స్పందన లభించిందని చిత్రబృందం ఆనందం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా షూటింగ్ లొకేషన్ నుంచి కొన్ని స్టిల్స్‌ను బుధవారం విడుదల చేశారు. వీటిపై స్పందిస్తూ చిత్ర కథానాయిక ప్రియా భవానీ శంకర్ సోషల్‌మీడియాలో ఓ పోస్ట్ పెట్టింది.'ఇరుముడి' సినిమా ప్రయాణం ఓ అందమైన జ్ఞాపకమని, ఇది జీవితాంతం గుర్తుండిపోతుందని ఆనందం వ్యక్తం చేసింది. తండ్రీకూతుళ్ల అనుబంధం నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. కుటుంబ అనుబంధాలు, ఆధ్యాత్మిక అంశాల కలబోతగా ఈ సినిమా ప్రేక్షకుల మనసుల్ని కదిలిస్తుందని మేకర్స్ చెబుతున్నారు. బేబీ నక్షత్ర, అజయ్‌ఘోష్, రమేష్ ఇందిర, స్వాసిక తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జీవీ ప్రకాష్‌కుమార్, నిర్మాణం: మైత్రీ మూవీ మేకర్స్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: శివ నిర్వాణ.



# ఎవరికీ తట్టని ఆలోచన!




లెజెండరీ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'సింగ్ గీతం'. ప్రముఖ నిర్మాత నాగ్‌అశ్విన్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 12న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా తొలిటికెట్‌ను అగ్ర దర్శకుడు రాజమౌళి కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆయన నిర్మాత నాగ్‌అశ్విన్, సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్‌తో కలిసి ప్రత్యేకంగా ముచ్చటించారు. రాజమౌళి మాట్లాడుతూ 'ఈ సినిమా ఐడియాను నా సోదరుడు కీరవాణి ద్వారా 1995లో విన్నాను.తొలిసారి ఈ కథ విని ఆశ్చర్యపోయాను. ఇది పూర్తిగా ఎవరికీ తట్టని ఆలోచనగా అనిపించింది. ఇంత వినూత్నమైన కథను తెరపైకి తీసుకురావడానికి అంతే వినూత్నంగా ఆలోచించే వ్యక్తి కావాలి. ఆ పని చేయడానికి నాగ్‌అశ్విన్ సరైన వ్యక్తి' అని అన్నారు. ప్రేక్షకులు వెండితెరపై చూసి ఎక్స్‌పీరియన్స్ చేయాల్సిన చిత్రమిదని నాగ్‌అశ్విన్ అన్నారు. ఈ సినిమా కోసం ముందుగానే సంగీత ప్రపంచాన్ని నిర్మించామని, ఈ ప్రక్రియలో వందలాది ట్యూన్స్ కంపోజ్ చేశామని సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ తెలిపారు.

# బాక్సాఫీస్ వద్ద రామ్ చరణ్ జోరు ..


గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన స్పోర్ట్స్ డ్రామా పెద్ది బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం తొలి వారంలోనే భారీ వసూళ్లతో ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది.గ్రామీణ క్రీడల నేపథ్యంలో రూపొందిన ఈ పీరియాడిక్ స్పోర్ట్స్ ఎంటర్‌టైనర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. కొన్ని వర్గాల నుంచి మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ, ఆ ప్రభావం కలెక్షన్లపై మాత్రం కనిపించడం లేదు. సినిమా విడుదలైనప్పటి నుంచి అన్ని ప్రాంతాల్లోనూ మంచి ఆక్యుపెన్సీ నమోదు చేస్తూ ముందుకు సాగుతోంది.తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది' ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ.315 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన తెలుగు చిత్రాల్లో ఒకటిగా నిలిచే దిశగా సినిమా అడుగులు వేస్తోంది. ఇక సినిమా క్రేజ్‌కు నిదర్శనంగా బుక్‌మైషోలో నమోదవుతున్న టికెట్ సేల్స్ నిలుస్తున్నాయి. గత 24 గంటల్లోనే 1.27 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. సాధారణంగా వర్కింగ్ డే అయిన బుధవారం రోజున కూడా ఈ స్థాయి బుకింగ్స్ నమోదు కావడం విశేషంగా మారింది. ఇది ప్రేక్షకుల్లో సినిమాపై ఉన్న ఆసక్తిని స్పష్టంగా తెలియజేస్తోంది






# పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్

అగ్ర కథానాయకుడు బాలకృష్ణ ప్రస్తుతం తన 111వ చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. గోపీచంద్ మలినేని దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. బుధవారం బాలకృష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన పాత్రను పరిచయం చేస్తూ 'ఎంట్రీ ఆఫ్ ఆన్ ఎరా' పేరుతో గ్లింప్స్‌ని విడుదల చేశారు.1993 ముంబయి అల్లకల్లోల పరిస్థితుల నేపథ్యంలో సాగిన ఈ గ్లింప్స్‌లో హై ఇంటెన్స్ యాక్షన్‌ని చూపించారు. బాలకృష్ణ పవర్‌ఫుల్ ప్రజెన్స్ ఈ వీడియోలో హైలైట్‌గా నిలిచింది. ఆయన పాత్రను 'కింగ్ ఆఫ్ కేయాస్'గా ప్రజెంట్ చేశారు. ఆయన లుక్స్, మేకోవర్ స్టైలిష్‌గా కనిపిస్తున్నది. ఈ చిత్రంలో బాలకృష్ణ గ్యాంగ్‌స్టర్‌గా కనిపించనున్నట్లు సమాచారం. మంచు మనోజ్ కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, సంభాషణలు: సాయిమాధవ్ బుర్రా, దర్శకత్వం: గోపీచంద్ మలినేని.



# షూటింగ్ మొదలయ్యాక బడ్జెట్ 4-5 రెట్లు పెరిగింది : నాగబంధం నిర్మాత నిషిత

పెదకాపు ఫేం విరాట్ కర్ణ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం నాగబంధం . వన్ ఆఫ్ ది లీడింగ్ ప్రొడ్యూసర్ కమ్ డైరెక్టర్ అభిషేక్ నామా డైరెక్ట్ చేస్తున్నాడు. అడ్వెంచరస్ మైథలాజికల్ డ్రామా నేపథ్యంలో వస్తున్న ఈ మూవీ టీజర్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో వస్తోన్న నాగబంధం చిత్రాన్ని తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో జులై 3న విడుదల చేయనున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా నిర్మాత నిషితా నాగిరెడ్డి పలు ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది.తెలుగు వార్తలుసినిమా మొత్తం ఒకే పంథాలో సాగదు.. ప్రతీ పది నిమిషాలకోసారి ప్రేక్షకులు భిన్నమైన విజువల్ ఎక్స్‌పీరియన్స్ ను పొందుతారు.

## ముని దేవునిపల్లి లో సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహణ



సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కొండాపూర్ మండలంలోని మునిదేవునిపల్లి గ్రామ పంచాయతీలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ డప్పు కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో జాతీయ పంచాయతీ అవార్డు ప్రైజ్ మనీతో చేపట్టే అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాలు, ఓటరు జాబితా సవరణ, ఎల్‌నినో, వర్షాకాల చర్యలు, సీజనల్ వ్యాధుల నివారణ, సాగునీరు, విద్యుత్, తాగునీటి సరఫరా, చీఖీదూ పథకం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్-2026 ప్రకారం ఇంటి వద్దనే చెత్తను వేరు చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో వేయరాదని సూచించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, హరితహారం, పరిశుభ్రత, వర్షపు నీటి సంరక్షణ, గ్రామ సౌందర్యీకరణ వంటి అభివృద్ధి పనులపై ప్రజల సూచనలు స్వీకరించారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి దినేష్,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయాన్ని దర్శించుకున్న సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ



సిద్దిపేట పట్టణంలోని నర్సాపూర్ రెండవ వార్డులో ఉన్న శ్రీ ఎల్లమ్మ దేవాలయాన్ని ఈ రోజు సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ దర్శించుకుని అమ్మవారి ప్రత్యేక ఆశీస్సులు పొందారు.అనంతరం నర్సాపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో హరికృష్ణకి ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మరియు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.తదుపరి గౌడ సంఘం ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ నర్సాపూర్ ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధికి మరియు గౌడ సంఘం సంక్షేమానికి మరియు వారు ఫంక్షన హాల్ కావాలని కోరగా వారి ఫంక్షన్ హాల్ నిర్మాణానికి నిధులు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, శ్రీనివాస్,ఏరాబోలు రాజిరెడ్డి,సాయి మల్లు,బండారి కనక రాజు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి,కాలీముద్దీన్ అహ్మద్,దాస అంజన్న,మార్క సతీష్,డీసీసీ మహిళ అధ్యక్షులు ముద్దం లక్ష్మి, ఏఎంసి వైస్ చైర్మన్ బుస్స రాజశేఖర్ ఎర్ర మహేందర్,టీఎంపీస్ జిల్లా అధ్యక్షులు చెంది శ్రీనివాస్ ముదిరాజ్,అంబటి మహేష్,షారుఖ్ ఖాన్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.


## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

### నముండ్ల వినోద్ కుమార్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకశీ

ఈ రోజు సిద్దిపేట నియోజకవర్గం లోని చిన్నకోడూరు మండలం లోని మైలారం లో సీఎం రేవంత్ రెడ్డి మరియు ఇంచార్జ్ మినిస్టర్ వివేక్ వెంకటస్వామి రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ మైనంపల్లి హనుమంతరావు ఇన్చార్జ్ పూజల హరికృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది.ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఏదైతే హామీ ఇచ్చిందో హామీలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతోంది ఇందిరమ్మ ఇల్లు కావచ్చు ఉచిత కరెంటు కావచ్చు మహిళలకు ఈరోజు రేవంత్ రెడ్డి మొన్న జరిగిన పెరేడ్ గ్రౌండ్ మీటింలో తెలంగాణ రాష్ట్రంలో 553 బస్సులు మహిళలకు ఇవ్వడం జరిగింది.అదేవిధంగా 60 వేల కోట్లు పైచిలుకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగింది. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులకు యజమానులు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుంది అన్నారు మొన్న జరిగిన సర్పంచ్ ఎలక్షన్లలో కూడా మహిళలకు 50% అవకాశం ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా గత ప్రభుత్వంలో 10 సంవత్సరాలు ఉన్న టిఆర్ఎస్ గాని బిజెపి గాని మహిళలకు ఒక్క మినిస్టర్ పదవి కూడా ఇవ్వలేదు ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇద్దరు మహిళలకు మంత్రి పదవి ఇవ్వడం జరిగింది.కొండా సురేఖ మరియు ధనసరి అనసూయ సీతక్క వారికి చట్ట సభల్లో కూడా మహిళలకి గౌరవం ఇచ్చిన ఏకైక పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సి ఎ నముండ్ల స్వప్న వెలుగు లీడర్ నముండ్ల అనూష కర్రు అరుణ గోస్కుల శారద వడ్లూరి లలిత నముండ్ల గీత నిమ్మల సుగుణ ఏనుగుల ప్రమీల ద్యావ ఎల్లవ్వ నిమ్మల ఎల్లవ్వ ఏనుగుల రేణుక మరియు గ్రూపు లీడర్లు మహిళలు వార్డ్ మెంబర్ కమ్మరి బాల్ లింగం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జిల్లా అనిల్ కుమార్ జీల రాకేష్ కాశి పాక జశ్వంత్ గ్రామ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మెదక్ ఖిల్లాకు దేశస్థాయిలో గుర్తింపు తేవాలి..... - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....



మెదక్ ఖి ల్లాకు దేశ స్థాయిలో గుర్తింపు చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.గురువారం మెదక్ కిల్లాను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టూరిజం సెక్రటరీ వాణి ప్రసాద్ సహకారంతో మెదక్ ఖిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి రాష్ట్ర, దేశ స్థాయిలో ముందుచ్చుతామని దానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ పేర్కొన్నారు. ప్రజాపాలనప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అదనపు కలెక్టర్ నగేష్ ఇతర అధికారులు, మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ తో మెదక్ ఖిల్లా ను సందర్శించారు.మెదక్ ఖిల్లపైన ఉన్న గజశాల, దర్వాజాలు,జైలును తదితర చారిత్రక అంశాలను కలెక్టర్ ప్రతిమ సింగ్ అడిగి తెలుసుకున్నారు మెదక్ ఖిల్ల పైన ఎక్కడ డ్యామేజ్ అయింది, ఎక్కడ శిథిలావస్థకు చేరింది అనే అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. అందులో భాగంగా ఈరోజు ఖిల్లా పైన అడ్డదిడ్డంగా పెరిగిన చెట్ల మొక్కలను, ముళ్ల పొదలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. మెదక్ జిల్లాలో దొరికిన పురావస్తు విగ్రహాలు, తదితర శాసనాలు, వివిధ అంశాలతో మెదక్ ఖిల్లపై మ్యూజియంను ఏర్పాటు చేసి మెదక్ జిల్లా చరిత్రను చెప్పే విధంగా పర్యాటకులకు అందుబాటులో ఉంచుతామన్నారు. జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీం కింద నిధులు తీసుకొచ్చి మెదక్ జిల్లాను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. మెదక్ ఖిల్లాపై లెదర్ లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు.రాబోవు రోజుల్లో ఖిల్లా పై సాంస్కృతిక కార్యక్రమాలు చేయడానికి అనువైన ప్రదేశం అని కొనియాడారు. మెదక్ జిల్లా హైదరాబాద్ కు దగ్గరగా ఉన్నటువంటి నేపథ్యంలో జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాలను గుర్తించి మరింత అభివృద్ధి చేస్తామన్నారు.

# సేంద్రియ వ్యవసాయంతో అధిక లాభాలు....

### - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....



గురువారం శివంపేట మండల కేంద్రంలోని ఉసిరిక పల్లి గ్రామంలో పోతరాజుల బాలేష్ అనే రైతు తన నాలుగున్నర ఎకరాల పొలంలో సాగు చేస్తున్న సేంద్రియ వ్యవసాయ పంటలను ,సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రైతులు సాగు చేస్తున్న పంటలను జిల్లా కలెక్టర్ నేడు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.సేంద్రియ విధానంలో సాగు చేస్తున్న వరి, కూరగాయలు, పండ్ల తోటలు మరియు ఇతర పంటలను పరిశీలించి రైతుతో ప్రత్యక్షంగా మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ,, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయడం అభినందనీయమన్నారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల సారవంతత పెరగడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ఎంతో మేలు జరుగుతుందన్నారు. వినియోగదారులకు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు అందించడంలో సేంద్రియ వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.రైతులు తయారు చేస్తున్న జీవామృతం, ఘన జీవామృతం, వర్మీ కంపోస్ట్, సేంద్రియ కషాయాలు తదితర సహజ ఎరువుల తయారీ విధానాలను కలెక్టర్ పరిశీలించారు. పంటల ఎదుగుదల, దిగుబడి పరిస్థితులు, సాగు ఖర్చులు, మార్కెటింగ్ అవకాశాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ పద్ధతుల్లో పండించిన పంటలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండటంతో రైతులు మరింత ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు.వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సాంకేతిక సూచనలు అందిస్తూ సేంద్రియ సాగును విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీవోలు), రైతు వేదికల ద్వారా సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో ఆదర్శ సేంద్రియ వ్యవసాయ క్షేత్రాలను అభివృద్ధి చేసి ఇతర రైతులకు ప్రేరణ కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు ధృవీకరణ (సర్టిఫికేషన్), బ్రాండింగ్, మార్కెటింగ్ సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహించి సేంద్రియ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ సేంద్రియ వ్యవసాయాన్ని మరింత విస్తరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలంటే సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం అత్యంత అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్, మండల వ్యవసాయ అధికారిణి లావణ్య, సాంకేతిక వ్యవసాయ అధికారి యాదగిరి, వ్యవసాయ విస్తరణ అధికారిణి సౌజన్య మరియు రైతులు పాల్గొన్నారు.

## బంగారు పతక వీరులకు అభినందనల వెల్లువ



ఇటీవల భూటాన్ దేశం లో నిర్వహించిన అత్యాపత్య పోటీల్లో సుమారు 10 దేశాల క్రీడాకారులతో తలపడి బంగారు పథకాలు సాధించి విజయం సాధించిన సంగారెడ్డి మండలం హనుమాన్ నగర్ గ్రామపంచాయతీ దాసుగడ్డ తండా కి చెందిన బిందు,నెనావత్ ప్రకాష్ లను కలెక్టర్ ప్రతీక్ జైన్ అభినందించారు. గురువారం కలెక్టరేట్ లో కలెక్టర్ ప్రతిక్ జైన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన విజేతలను ప్రత్యేకంగా అభినందించారు. మారుమూల గిరిజన ప్రాంతానికి చెందిన బిందు ప్రకాష్ నిరంతర శ్రమతో కఠోర సాధన తో అంతర్జాతీయ స్థాయికి ఎదిగారని వారు సాధించిన విజయం పట్ల ప్రతి ఒక్కరూ అభినందించి ప్రోత్సహించాలని యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు కూన వేణుగోపాలకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లుక్యనాయక్,ఉప సర్పంచ్ రామ్ చందర్,జైల్ సింగ్,గోర్ సేన రాష్ట్ర అధ్యక్షులు జగన్ విజేతల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ని గుర్తించి యజమానికి అప్పగింత :

**- ధన్వాడ ఎస్ఐ వెంకటేష్ గౌడ్ విజ్ఞప్తి ;**




నారాయణపేట జిల్లా, ధన్వాడ: ధన్వాడ గ్రామానికి చెందిన సంద బాలస్వామి (తండ్రి: బాలయ్య) ఇటీవల తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లు ధన్వాడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన వెంటనే ఎస్ఐ వెంకటేష్ గౌడ్ పర్యవేక్షణలో కేంద్ర పరికర గుర్తింపు నమోదుపై సాంకేతికంగా ఫోన్ గుర్తింపు ప్రక్రియ ప్రారంభించారు.పోలీస్ స్టేషన్ స్థాయి ఆపరేటర్ శ్రీ బి. రామాంజనేయులు ప్రత్యేక శ్రద్ధగా పనిచేసి, సాంకేతిక నైపుణ్యంతో చేపట్టిన ట్రేసింగ్ ద్వారా పోగొట్టిన మొబైల్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అవసరమైన ధృవీకరణ కార్యక్రమాలు పూర్తయ్యాక, తేది 11.06.2026న ఆ మొబైల్‌ను సంద బాలస్వామికి తిరిగి అప్పగించారు.సంద బాలస్వామి, తమకు ఎంతో విలువైన మొబైల్ తిరిగి లభించడంతో ఆనందం వ్యక్తం చేసి, వేగంగా స్పందించి ఫోన్‌ను గుర్తించి ఇచ్చిన ధన్వాడ పోలీసులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఎస్ఐ తెలిపారు: "ప్రజలు తమ మొబైల్ పోగొట్టుకున్న వెంటనే ఆలస్యం చేయకుండా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి మరియు కేంద్ర పరికర గుర్తింపు పోర్టల్ ద్వారా నమోదు చేయించాలని సూచిస్తున్నాం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పోలీస్ శాఖ ప్రజల ఆస్తుల రక్షణకు నిరంతరం కృషి చేస్తోంది." పోలీసు సూచనలు **మొబైల్ పోగొట్టుకున్న వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి.**

కేంద్ర పరికర గుర్తింపు పోర్టల్ ద్వారా మొబైల్‌ను బ్లాక్ చేసి నమోదు చేయించండి.మొబైల్ ఐ ఎం ఈ నంబర్‌ను ముందుగానే భద్రంగా రాసి ఉంచండి.ఫిర్యాదు సమయంలో మొబైల్ బిల్లు, ఐఎమ్ఈఐ వివరాలు అందుబాటులో ఉంచండి. సమయానికి ఫిర్యాదు చేస్తే పోగొట్టిన మొబైల్ తిరిగి పొందే అవకాశాలు పెరుగుతాయి.

## రాంపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా......

### - గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం....

### - సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్.....

కొల్చారం రాంపూర్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాననీ సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ తెలిపారు. గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామసభ ఏర్పాటు చేశారు ఫారెస్ట్ పోలీస్ అంగన్వాడి తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలపై సర్పంచ్ సంగమేశ్వర్ గ్రామస్తులను అడిగి తెలుసుకు న్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో తడి పొడి చెత్త పారిశుధ్యం సమస్యలు లేకుండా అన్ని రంగాలలో అభివృద్ధి చేసానని తెలిపారు కొంతమంది ఉన్న ఎదుగుదలను తో పాటు గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తే ఓర్వలేక తనపై అసత్య ప్రచారాలు చేయడం సమంజసం కాదని ఎతువు పలికారు ఏదైనా సమస్య ఉంటే గ్రామసభ ఏర్పాటు చేశామని అందులో వారి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు గ్రామాలలో పెద్దమ్మ ఆలయం వద్ద డ్రైనేజ్ తాగునీరు సమస్య త్వరలో పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు అనంతరం ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ చేతులను పెంచి పర్యావరాణి పరిరక్షించాలని సూచించారు. అటవీని ఎవరైనా ఆక్రమి స్తే



వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సూచించారు వ్యవసాయ కి సంబంధించిన సమస్యలు ఏఈఓ నిరోషా మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులకు సాగుచేసినందుకు సబ్సిడీ ద్వారా విత్తనాలతో పాటు పరికరాలు అందించడం జరుగుతుందని సూచించారు. అలాగే ఎస్సై మోహినోధిన్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరు హెల్మెట్లు ధరించారని సూచించారు డ్రంకెన్ డ్రైవ్ లో దొరికితే వారికి పదివేల జరిమానా భించడం జరుగుతుందని పేర్కొన్నారు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తో పాటు కారులో సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో అధికారులు నిరోషా శారద పంచాయతీ కార్యదర్శి వాడు సభ్యులు ఉపసర్పంచ్ శ్రీశైలం పాల్గొన్నారు.

Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.